


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక
ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 12 సంచిక : 159 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శుక్రవారం 13 ఫిబ్రవరి 2026 వెల : 1/-రూ ॥
VOLUME :12 ISSUE :159 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM FRI 13 FEBRUARY 2026 PRICE : 1/- RS
Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur



## మండలిలో మాటల యుద్ధం..

### బొత్స, మంత్రి పార్థసారథి మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు!

- ఏపీ శాసనమండలిలో సంక్షేమ పథకాలపై తీవ్ర వాగ్వాదం
- ప్రభుత్వ వాదనలు అబద్ధమని, నిరూపిస్తే క్షమాపణ చెబుతానని బొత్స సవాల్
- బొత్స సవాల్‌ను స్వీకరిస్తున్నామని, ఏ శిక్షకైనా సిద్ధమని మంత్రి పార్థసారథి ప్రతిసవాల్
- అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలపై ఇరుపక్షాల మధ్య మాటల యుద్ధం
- పింఛన్ల తొలగింపు ఆరోపణలపై వివరణ ఇచ్చిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సమావేశాలు గురువారం అధికార, విపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదాలతో దద్దరిల్లాయి. సంక్షేమ పథకాల అమలుపై వైసీపీ, టీడీపీ నేతల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. ముఖ్యంగా వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లతో సభా వాతావరణం వేడెక్కింది. గవర్నర్ ప్రసంగంలో పేర్కొన్న 'అన్నదాత సుఖీభవ' పథకం కింద రూ.20,000 ఇచ్చినట్లు చెప్పడం పూర్తిగా అవాస్తవమని బొత్స సత్యనారాయణ ఆరోపించారు. ప్రభుత్వం చెప్పింది నిజమని నిరూపిస్తే తాను బహిరంగంగా క్షమాపణ చెప్పడానికి సిద్ధమని సవాల్ విసిరారు. ఇదే క్రమంలో 'వసతి దీవెన' నిధులు ఇప్పటికీ విడుదల కాలేదని, ప్రైవేటు ఆసుపత్రులు 'ఆరోగ్యశ్రీ'ని నిరాకరిస్తున్నాయని, 'తల్లికి వందనం' సక్రమంగా అందడం లేదని విమర్శించారు. "మేం సభను తప్పుదోవ పట్టించడం లేదు.

- మిగతా2లో

## ఒక కప్పు టీ కంటే ఎక్కువ తీసుకున్నట్టు

# నిరూపిస్తే ఏ చర్యకైనా సిద్ధం

- పరిశ్రమలకు భూ కేటాయింపులపై శాసనమండలిలో వాడీవేడి చర్చ
- విశ్వసనీయత ఉన్న 5 కంపెనీలకే 99 పైసలకు భూములిచ్చామన్న మంత్రి లోకేశ్
- విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టీకరణ
- ఆరోపణలు చేసి పారిపోవడం సరికాదని వైసీపీకి హితవు
- పారిశ్రామికవేత్తల నుంచి కప్ టీ, కేక్ తప్ప ఏమీ తీసుకోలేదని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:"నాపై విమర్శలు చేయాలనుకుంటే ఒక్క విషయంలో చేయవచ్చు. టాటా సన్స్ ఛైర్మన్‌ను కలిసినప్పుడు ఆయన బాంబే హౌస్‌లో ఒక కప్పు టీ ఇచ్చారు. దావోస్‌లో నా పుట్టినరోజున కాగ్నిజెంట్ వారు ఒక కేక్ ఇచ్చారు. అంతకుమించి మేం లాలూచీ పడాల్సిన అవసరం లేదు. ఒక కప్పు టీ కంటే నేను వారి వద్ద ఎక్కువ తీసుకున్నట్లు నిరూపిస్తే ఏ చర్యకైనా సిద్ధం" అని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వైసీపీకి సవాల్ విసిరారు. పరిశ్రమలకు భూముల కేటాయింపుల్లో ఎలాంటి అవినీతికి తావులేదని, తమ ప్రభుత్వ ఏకైక లక్ష్యం యువతకు ఉద్యోగాలు కల్పించడమేనని ఆయన స్పష్టం చేశారు. శాసనమండలిలో వైసీపీ సభ్యుల ఆరోపణలకు ఆయన ఈ విధంగా ధీటుగా బదులిచ్చారు.

**మండలిలో భూ కేటాయింపులపై వాడీవేడి చర్చ**

శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో పరిశ్రమలకు 99 పైసలకే భూముల కేటాయింపు అంశంపై వాడీవేడి చర్చ జరిగింది. గత 20 నెలల్లో ప్రభుత్వం కేటాయించిన భూములు, కుదుర్చుకున్న ఒప్పందాలు (ఎంవోయూలు), వాటి ధరల వివరాలపై వైసీపీ సభ్యులు తూమాటి మాధవరావు, వరుదు కల్యాణి, పండుల రవీంద్రబాబు ప్రశ్నలు లేవనెత్తారు. విశాఖలో కోట్ల రూపాయల విలువైన భూములను ప్రైవేటు సంస్థలకు, రియల్ ఎస్టేట్ కంపెనీలకు 99 పైసలకే ఎలా ఇస్తారని వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. ఈ ఆరోపణలపై మంత్రి లోకేశ్ సమగ్రంగా సమాధానమిచ్చారు.

**విశ్వసనీయత ఉన్న 5 కంపెనీలకే 99 పైసలకు భూమి**

- మిగతా2లో



## పార్టీ లైన్ దాటితే చూస్తూ ఊరుకోబోం..

### కొలికపూడికి పల్లా వార్నింగ్

- తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి వ్యవహారశైలిపై విమర్శలు
- అసెంబ్లీ లాబీలో కొలికపూడితో మాట్లాడిన పల్లా శ్రీనివాస్
- పార్టీతోనే గుర్తింపు, వ్యక్తిగతంగా జీరో అని గుర్తించాలంటూ హితవు

పెన్ పవర్ డెస్క్:తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ వ్యవహారశైలిపై ఇటీవల విమర్శలు వస్తుండడంతో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. అసెంబ్లీ లాబీలో కొలికపూడితో పల్లా సమావేశమయ్యారు.

- మిగతా2లో

## రాహుల్ గాంధీ లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలి..

### సభలో ఎంపీ నోటీసు

- అమెరికాతో భారత్ ట్రేడ్ డీల్ పై రాహుల్ ఆరోపణలు
- నరవణె బుక్ పై మాట్లాడకుండా అడ్డుకుంటోందని ప్రభుత్వంపై విమర్శలు
- దేశాన్ని అమ్మేశారన్న రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీల ఆగ్రహం

- మిగతా2లో



## 85% కంటిచూపు కోల్పోయిన ఇమ్రాన్ ఖాన్

పెన్ పవర్ డెస్క్:పలు కేసుల్లో జైలు శిక్ష అనుభవిస్తున్న పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్య పరిస్థితి ఇటీవల చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. అయితే, రావల్పిండిలోని జైల్లో ఉన్న ఆయన పట్ల అక్కడి

- మిగతా2లో





## అడవుల్లోని గిరిజన గ్రామాలకు 'సంజీవని' డ్రోన్లు.. ఏపీలో సరికొత్త వైద్య సేవలు!

- సరైన రవాణా సదుపాయం లేని గ్రామాలకు ప్రాణదాతలుగా డ్రోన్లు
- 20 నిమిషాల్లోపే అత్యవసర మందుల సరఫరా
- రెడ్ వింగ్ సంస్థతో కలిసి ఏపీ ప్రభుత్వం సరికొత్త సేవలు

పెన్ పవర్ డెస్క్:గిరిజన ప్రాంతాల్లోని పేదలకు ఆధునిక వైద్య సేవలను చేరువ చేసే దిశగా సరికొత్త సాంకేతిక విప్లవానికి ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 'సంజీవని' మెడికల్

- మిగతా2లో

## తిరుపతి లడ్డూ నెయ్యి: చంద్రబాబుపై

# భూమన ఆరోపణలు

- తిరుపతి లడ్డూ నెయ్యి సరఫరాపై సీఎం చంద్రబాబును ప్రశ్నించిన భూమన
- గతంలో హెరిటేజ్ సంస్థ రూ. 278కే నెయ్యి సరఫరా చేసిందని వెల్లడి
- ఇప్పుడు అదే సంస్థ రూ. 658కి సరఫరా చేయడంపై తీవ్ర ఆరోపణలు
- ధరల వ్యత్యాసం, నాణ్యతపై చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్

పెన్ పవర్ డెస్క్:తిరుపతి లడ్డూ ప్రసాదం తయారీకి ఉపయోగించే నెయ్యి ధర, నాణ్యత విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు నాల్కల ధోరణి అవలంబిస్తున్నారని వైసీపీ తీవ్రంగా విమర్శించింది. టీటీడీ మాజీ ఛైర్మన్, వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి గురువారం మీడియాతో మాట్లాడుతూ ఈ ఆరోపణలు చేశారు. గతంలో 2014-19 మధ్య చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఆయన కుటుంబానికి చెందిన హెరిటేజ్ ఫుడ్స్ తయారీ యూనిట్ అయిన ఇందాపూర్ ఫుడ్స్ అండ్

- మిగతా2లో



# కాకాణికి నోటీసులు జారీ చేసిన పోలీసులు

- బాలిక మృతిపై నిరాధార ఆరోపణలు చేశారని కేసు నమోదు
- ఈ నెల 14న విచారణకు రావాలని నోటీసులు ఇచ్చిన కోవూరు పోలీసులు
- మైనింగ్ కేసులో ఇప్పటికే బెయిల్ పై బయట ఉన్న కాకాణి

పెన్ పవర్ డెస్క్:గత కొన్ని రోజులుగా వైసీపీ నేతలకు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేశ్ ల అరెస్టులు, రిమాండ్లు అందరికీ తెలిసిందే. ఇప్పుడు మరో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వంతు వచ్చింది.

- మిగతా2లో





# విద్యార్థులకు మూడవ తరగతి నుంచి అందుబాటులోకి 'ఏఐ'

- విద్య సహా అన్ని రంగాల్లో ఏఐ విస్తరిస్తోందన్న కేంద్ర మంత్రి
- పరిశోధనలు నిర్వహించే విద్యార్థుల వరకు ఏఐని అందుబాటులోకి తెస్తామన్న మంత్రి
- కృత్రిమ మేధ రంగంలో భారత్ అభివృద్ధి చెందుతోందన్న ధర్మేంద్ర ప్రధాన్

కృత్రిమ మేధస్సు (ఏఐ) విధానాన్ని భారతదేశంలోని విద్యార్థులందరికీ చేరువ చేస్తామని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా విద్య సహా అన్ని రంగాల్లో ఏఐ విస్తరిస్తోందని అన్నారు. దేశంలో 30 కోట్ల మంది విద్యార్థులు ఉన్నారని, 3వ తరగతి విద్యార్థుల నుంచి ఆధునాతన పరిశోధనలు నిర్వహించే విద్యార్థుల వరకు కృత్రిమ మేధను అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు.ఢిల్లీలో జరిగిన ఏఐ-కాంక్లేవ్-2026 సదస్సులో పాల్గొన్న ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ, కృత్రిమ మేధ రంగంలో భారత్ అభివృద్ధి చెందుతోందని అన్నారు. మన వద్ద మేధో సామర్థ్యానికి లోటు లేదన్నారు. కృత్రిమ మేధకు సంబంధించి పలు పరిశోధనలు జరుగుతున్నట్లు తెలిపారు. ఏఐకి సంబంధించిన పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలను సృష్టించడంలో సాంకేతిక సంస్థలు నిమగ్నమయ్యాయని అన్నారు.

## ఢిల్లీలో రేవంత్ రెడ్డి బిజీబిజీ..

### కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుతో భేటీ

- వివిధ విమానాశ్రయాల అభివృద్ధి పనులకు సంబంధించి చర్చ
- మామునూరు విమానాశ్రయానికి భూసేకరణ ప్రక్రియ పూర్తయినట్లు వెల్లడి
- రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసిన ముఖ్యమంత్రి

పెన్ పవర్ డెస్క్:దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజీబిజీగా గడుపుతున్నారు. ఈరోజు ఆయన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో భేటీ అయ్యారు. రాష్ట్రంలోని

- మిగతా2లో






# కార్యకర్తలను విస్మరిస్తున్న పార్టీలు

రాజకీయ పార్టీల మనుగడ వెనుక ఆ పార్టీ కార్యకర్తల శ్రమ, త్యాగం ఆధారారపడి ఉన్నాయనేది నిర్వివాద అంశం. అదే రాజకీయ పార్టీలు ఇటీవలి కాలంలో కార్యకర్తలపట్ల అనుసరిస్తున్న వైఖరి అవకాశవాదాన్ని బట్టబయలు చేస్తూ ఉండడం గమనార్హం. ముఖ్యంగా ఈ పరిణామం ప్రాంతీయ పార్టీలలో నూటికి నూరు శాతం కనిపిస్తూ ఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాలలోని రాజకీయాలు క్షుణ్ణంగా పరిశీలిస్తే ఈ విషయం సామాన్య మానవునికి సైతం సులభంగా అర్థమవుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం, వైయస్ఆర్, కాంగ్రెస్, జనసేన పార్టీలు, తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రధానంగా ప్రాంతీయ పార్టీలుగా మనుగడ సాగిస్తున్నాయి. 1982లో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ 22 సంవత్సరాల 302 రోజులు, 2001లో ఆవిర్భవించిన తెలంగాణ (భారత) రాష్ట్ర సమితి పార్టీ 9 సంవత్సరాల 187 రోజులు, 2011 లో ఆవిర్భవించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 5 సంవత్సరాలు అధికారం అనుభవించాయి. 2014లో ఆవిర్భవించిన జనసేన పార్టీ ఆంధ్రప్రదేశ్‌లో గత 17 నెలలనుంచి ప్రధాన భాగస్వామిగా అధికారంలో ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, జనసేన పార్టీల కూటమి ఇంకా 3 సంవత్సరాలకు పైగా కచ్చితంగా అధికారంలో ఉంటాయి. కార్యకర్తల సమయం, డబ్బు, కుటుంబాల త్యాగ ఫలితంగానే ఈ విధంగా ప్రాంతీయ పార్టీలు అధికారాన్ని అనుభవిస్తూ సుదీర్ఘ కాలంనుంచి మనుగడ సాగిస్తున్నాయనడంలో ఎటువంటి సందేహం లేదు. కానీ కార్యకర్తలు చనిపోయినప్పుడు సంబంధిత కుటుంబానికి పార్టీ తరపున ఇన్సూరెన్సు చెక్, కార్యకర్తకు లేదా వారి కుటుంబంలో ఎవరికైనా అనారోగ్యం కలిగితే వారికి సిఎం రిలీఫ్ ఫండ్ తప్ప కార్యకర్తలకు ఇతర లబ్ధి చేకూరుతున్నట్లు ఏమీ కనిపించడం లేదు. వాస్తవంగా రాజకీయ చదరంగంలో పావులుగామారి చురుకుగా ఉండే కార్యకర్తలు అనేక మంది కేసుల్లో ఇరుక్కుంటున్నారు. వారిని పట్టించుకునే నాథుడే లేక వారు అష్టకష్టాలు అనుభవిస్తున్నారు. మరి కొంతమంది ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. రాజకీయ వైరంలో ప్రాణాలు కోల్పోయిన కార్యకర్త కుటుంబ సభ్యులను సంబంధిత పార్టీ స్థానిక నాయకులు కలిసి తాత్కాలిక ఖర్చులకు కొద్దిగా డబ్బులు ఆ కుటుంబానికి ఇచ్చి పార్టీ మీకు అండగా ఉంటుందని సమయానుకూల హామీలు గుప్పిస్తారు. తరువాత ఎవరి దారి వారిదే. ప్రాణాలు కోల్పోయిన కార్యకర్తల కుటుంబాలు మాత్రం రోడ్లపాలే. కార్యకర్తలు తమ పార్టీలను అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రాణాలు సైతం పణంగా పెడుతున్నారు.

కానీ రాజకీయ పార్టీలు అందుకు పూర్తి విరుద్ధంగా వ్యవహరిస్తూ ఉండడం గమనార్హం. అధికారంలో లేనప్పుడు కుటుంబ సభ్యులుగా, అధికారంలో ఉన్నప్పుడు అంటరానివారుగా చూస్తూ కార్యకర్తల జీవితాలతో రాజకీయ పార్టీలు ఆడుకుంటున్నాయని కచ్చితంగా చెప్పవచ్చు. ఈ పరిణామం అన్ని ప్రాంతీయ పార్టీలలో కనిపిస్తూ ఉంది. ప్రాంతీయ పార్టీలు అన్నీ వ్యక్తిగత పార్టీలు. అందువలన ఆ పార్టీలన్నీ వాటి అధినేతలైన ఏక వ్యక్తి నిర్ణయాలపైన ఆధారపడి వ్యవహారాలు నడిపిస్తూ ఉంటాయి. గత కొద్ది కాలంగా ఈ పార్టీలలో సిద్ధాంతాలు, విలువలు ఏమీ కనిపించడం లేదు. అధికారమే ధ్యేయంగా పార్టీలు రాజకీయ కార్యకలాపాలు నిర్వహిస్తూ ఉండడం గమనార్హం. అధికారం లేనప్పుడు క్షేత్రస్థాయిలో అంకితభావంతో కష్టపడి పార్టీకి పని చేసిన వారికే టికెట్లు ఇస్తామని కార్యకర్తలకు, పార్టీ నాయకులకు పార్టీల అధిష్టానం తెలియచేస్తూ ఉంటుంది. పార్టీల అధిష్టానం మాటలను నమ్మి కార్యకర్తలు, నాయకులు ఇల్లూ, వళ్ళూ గుల్ల చేసుకుని పార్టీకి కష్టపడుతూ ఉంటారు. కానీ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ గెలుపు గుర్రాలకే టికెట్లు అంటూ పార్టీల అధిష్టానం స్వరంలో మార్పు కనిపిస్తూ ఉండడం నిత్యకృత్యంగా మారింది. అందుకు డబ్బు, కులం, పరపతి కలిగిన వ్యక్తులను ఎక్కడెక్కడినుంచో తెచ్చుకుని వారికి ఎంఎల్ఎ, ఎం.పి. టికెట్లు కేటాయిస్తున్నారు.

మరికొన్ని పార్టీలైతే అప్పటి వరకు తమ పార్టీ కార్యకర్తలను అనేక ఇబ్బందులకు గురిచేసిన ప్రత్యర్థి పార్టీ నాయకులను స్థానిక కార్యకర్తలు, నాయకుల అభీష్టానికి వ్యతిరేకంగా పార్టీలో చేర్చుకుని వారికి టికెట్లు ఇస్తూ ఉన్నాయి. అయినా అధికారం కోసం కార్యకర్తలు, నాయకులు అధినేత నిర్ణయాన్ని గౌరవించి తమ అభ్యర్థి విజయానికి కష్టపడుతున్నారు. అధికారం లభించాకయినా రాజకీయ పార్టీలు కార్యకర్తలకు న్యాయం చేస్తున్నాయా? అంటే అదీ లేదు. అధికారం లభించాక డబ్బు, కులం, పరపతి అవసరంలేని శాసనసభ్యుల కోటాలో, గవర్నర్ కోటాలో శాసనమండలి స్థానాలు, రాజ్యసభ స్థానాలు ప్రతి పార్టీకీ అనేకం లభిస్తాయి. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలను నాయకులుగా తయారుచేసి వారికి న్యాయం చేయాలని ఈ ప్రాంతీయ పార్టీలకు నిజంగా ఉంటే ఈ పదవులు వారికి ఇవ్వవచ్చు. కానీ ఇప్పటి వరకు ఏ పార్టీ అయినా సామాన్య కార్యకర్తకు ఎంఎల్ఎ కోటా, గవర్నర్ కోటాలోని శాసనమండలిలో స్థానం లేదా రాజ్యసభలో స్థానం కల్పించాయా? కనీసం నామినేటెడ్ పదవులలో కూడా క్షేత్ర స్థాయిలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు ఏ పార్టీ న్యాయం చేయడం లేదు అని కచ్చితంగా చెప్పవచ్చు. ఇటీవలి కాలంలో గ్రామస్థాయి నాయకునికి రాష్ట్ర స్థాయి పదవులు, ఎంఎల్ఎ స్థాయి, రాష్ట్ర స్థాయి నాయకునికి చిన్న, చిన్న డైరెక్టర్ పదవులు కేటాయించడం అన్ని పార్టీలలో కనిపిస్తూ ఉంది.

ఈ పరిణామాలు ఎందుకు జరుగుతున్నాయో? ఆ పార్టీల అధిష్టానానికే తెలియాలి. సాంకేతికత, సలహాదారులపై ఎక్కువగా ఆధారపడుతూ ఉండడంతో పార్టీల అధినేతలకు, క్షేత్రస్థాయిలో పార్టీకి చిత్తశుద్ధితో పనిచేసే కార్యకర్తకు మధ్య తీవ్ర అగాథం ఏర్పడింది అనడం ఎటువంటి సందేహం లేదు. కార్యకర్తలతో సమావేశమై వారిని స్వేచ్ఛగా మాట్లాడనిచ్చే పరిస్థితి ఏ అధినేత చేయడం లేదు. కార్యకర్తను స్వేచ్ఛగా మాట్లాడనిస్తేనే కదా పార్టీ లోటుపాట్లు అధినేతకు తెలిసేది. కార్యకర్త దగ్గర తాము చేసే తప్పులను చెప్పించుకునేందుకు ఏ పార్టీ అధినేత సాహసించడం లేదు. తాము చెప్పిందే కార్యకర్తలు వినాలి అనే ధోరణితో ప్రతి పార్టీ అధినేత వ్యవహరిస్తూ ఉన్నారు. ఒకవేళ ఏ కార్యకర్త అయినా అధినేతలు చేసే తప్పులు ఎత్తిచూపితే ఆ కార్యకర్త బతుకు బస్టాండే. తన తప్పులు ఎత్తిచూపిన కార్యకర్త దశాబ్దాలు పాటూ పార్టీ కోసం కష్టపడినా పట్టించుకోకుండా వారిని డస్ట్‌బిన్‌లో వేసేసే పరిస్థితి ప్రతి పార్టీలో కనిపిస్తూ ఉంది. పార్టీల అధినేతలందరూ పార్టీ సమావేశాల్లో కూడా తమను వ్యక్తిగతంగా పొగిడించుకునేందుకే ప్రాధాన్యత ఇస్తున్నారు. అదే విధంగా క్షేత్రస్థాయిలో అష్టకష్టాలు అనుభవిస్తూ పార్టీకి కష్టపడి పనిచేసే కార్యకర్తను మించి సోషల్ మీడియాలో ప్రత్యర్థులపై పోస్టులు పెట్టే వారికి, ప్రత్యర్థి పార్టీల నేతలను తిట్టే వారికి, భజనపరులకు ఇటీవల అన్ని పార్టీలు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ఉండడం స్పష్టంగా కనిపిస్తూ ఉంది. పార్టీలు చేసే మంచి పనులను గ్రామస్థాయిలో ప్రజలకు తెలియచేసేది. అధినేతలు ఇచ్చే అలివికాని హామీలను క్షేత్రస్థాయిలో ఇంటింటికీ తీసుకుపోయేది, అధినేతలు ప్రత్యర్థి పార్టీలపై రాజకీయ అవసరాల కోసం చేసే విమర్శలకు క్షేత్రస్థాయిలో అండగా నిలబడేది కార్యకర్తలే. అటువంటి నిజమైన కార్యకర్తలను విస్మరిస్తున్నందు వలనే తెలుగు రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలు సుదీర్ఘ కాలం పాటు వరుసగా అధికారంలో ఉండలేకున్నాయి అనేది నిర్వివాదాంశం.

# ఒక కప్పు టీ కంటే ఎక్కువ తీసుకున్నట్టు నిరూపిస్తే ఏ చర్యకైనా సిద్ధం

- మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో కేవలం ఐదు విశ్వసనీయమైన (క్రెడిబులిటీ) కంపెనీలకే 99 పైసలకు భూములు కేటాయించినట్లు మంత్రి లోకేశ్ తెలిపారు. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిజా), కాగ్నిజెంట్, ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్, రహేజా, మదర్సన్ ఇంటర్నేషనల్ కంపెనీలకు మాత్రమే ఈ ధరకు భూములు ఇచ్చామన్నారు. ఈ ఐదు కంపెనీల ద్వారా రాష్ట్రంలో సుమారు 65,000 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు రానున్నాయని వివరించారు. ఉదాహరణకు, కాగ్నిజెంట్ మొదట 8,000 ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి, భూమిపూజ సమయంలో ఆ సంఖ్యను 25,000కు పెంచిందని గుర్తుచేశారు.

**ఏపీకి పరిశ్రమలు రాకూడదన్నదే వైసీపీ లక్ష్యం**

వైసీపీ తీరుపై మంత్రి లోకేశ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఏపీకి పరిశ్రమలు రాకూడదని, పెట్టుబడులను తరిమేయాలనే ఏకైక లక్ష్యంతో వైసీపీ పనిచేస్తోందని ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఆర్థిక ఉగ్రవాదం నడిచిందని, అమర్ రాజా వంటి సంస్థను రాష్ట్రం నుంచి తరిమేశారని విమర్శించారు. తాము 17 నెలల్లోనే ఆర్సెలర్ మిట్టల్ వంటి ప్రతిష్మాత్మక సంస్థను రాష్ట్రానికి తీసుకొచ్చామని, దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఉత్తరాంధ్రలో రాబోతోందని చెప్పారు. వాస్తవాలు తెలుసుకోకుండా వైసీపీ సభ్యులు సభను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు.

**హైదరాబాద్ మోడల్‌ను విశాఖలో పునరావృతం చేస్తాం**

విశాఖలో బలమైన ఐటీ ఎకోసిస్టమ్ లేదని, దాన్ని నిర్మించడానికే ప్రభుత్వం తక్కువ ధరకు భూములు కేటాయిస్తోందని లోకేశ్ వివరించారు. 1994-2004 మధ్య చంద్రబాబు హైదరాబాద్‌లో ఐఎస్‌బీ, మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్ వంటి సంస్థలకు తక్కువ ధరకే భూములు ఇవ్వడం వల్లే నేడు హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారిందన్నారు. గుజరాత్‌లో టాటా నానో ఫ్యాక్టరీకి అప్పటి సీఎం నరేంద్ర మోదీ 99 పైసలకే భూమి ఇచ్చి మొత్తం ఆటోమొబైల్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో విశాఖను ఐటీ, జీసీసీ హబ్‌గా మార్చాలనేది తమ ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు.

**ఆరోపణలు నిరూపించలేక వైసీపీ వాకౌట్**

చర్చ సందర్భంగా, అడ్రస్ లేని ఉర్సా కంపెనీకి ప్రభుత్వం భూములు కట్టబెట్టాలని చూస్తోందని వైసీపీ సభ్యులు ఆరోపించారు. ఈ ఆరోపణను మంత్రి లోకేశ్ తీవ్రంగా ఖండించారు. తాము కేవలం ఐదు కంపెనీలకే 99 పైసలకు భూములు ఇచ్చామని, ఆరో కంపెనీ అయిన ఉర్సాకు భూములు కేటాయించినట్లు ఆధారాలు బయటపెట్టాలని సవాల్ విసిరారు. నిరూపించలేకపోతే క్షమాపణ చెప్పాలని పట్టుబట్టారు. ఈ క్రమంలో వైసీపీ సభ్యులు, బొత్స సత్యనారాయణ నేతృత్వంలో నిరసనగా సభ నుంచి వాకౌట్ చేశారు.

**విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాలే మా లక్ష్యం**

విపక్ష సభ్యులు వాకౌట్ చేసిన అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ..

తమ ప్రభుత్వ లక్ష్యాన్ని పునరుద్ఘాటించారు. 2029 నాటికి ఒక్క విశాఖలోనే ఐటీ రంగంలో 5 లక్షల ఉద్యోగాలు సృష్టించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఒక ఐటీ ఉద్యోగం ద్వారా పరోక్షంగా మరో ఐదారుగురికి ఉపాధి లభిస్తుందని, దీనివల్ల విశాఖ ఆర్థిక వ్యవస్థకు ఏటా 10 బిలియన్ డాలర్ల మేర మేలు జరుగుతుందని వివరించారు. ప్రభుత్వానికి రెండు రూపాయల ఆదాయం తగ్గినా పర్వాలేదు కానీ, యువతకు ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాల హామీని నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు.

**ప్రతిపక్ష ఆరోపణలు సత్యదూరం**

వైసీపీ సభ్యులు సత్యదూరమైన మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, ఛాలెంజ్ చేస్తే సమాధానం చెప్పలేక పారిపోవడం వారికి అలవాటేనని లోకేశ్ ఎద్దేవా చేశారు. భూముల కేటాయింపు ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరుగుతుందని, అధికారుల కమిటీ, ఎస్ఐపీబీ, కేబినెట్ ఆమోదం తర్వాతే కేటాయింపులు చేస్తున్నామని తెలిపారు. క్లస్టర్ విధానంలో పరిశ్రమలను అభివృద్ధి చేస్తామని, ప్రతి పరిశ్రమ గ్రౌండింగ్ అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు

# రాహుల్ గాంధీ లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలి..

లోక్ సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయాలంటూ బీజేపీ ఎంపీలు డిమాండ్ చేశారు. ఈ మేరకు లోక్ సభలో బీజేపీ ఓ నోటీసును ఫైల్ చేసినట్లు సమాచారం. అయితే, రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా ప్రివిలేజ్ మోషన్ దాఖలు చేయలేదని తెలుస్తోంది. బడ్జెట్ సమావేశాల సందర్భంగా బుధవారం రాహుల్ గాంధీ లోక్ సభలో ప్రసంగించిన విషయం తెలిసిందే.రాహుల్ తన ప్రసంగంలో కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా కేంద్రం అమెరికాతో ట్రేడ్ డీల్ కుదుర్చుకుందని, ప్రధాని మోదీ దేశాన్ని అమెరికాకు అమ్మేశాడని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ ఎంఎం నరవణె రాసిన బుక్ లో చైనా ఆక్రమణ విషయం స్పష్టంగా ఉందని, ఆ విషయంపై సభలో మాట్లాడకుండా అధికార పక్షం తనను అడ్డుకుంటోందని ఆయన ఆరోపించారు.ఈ ప్రసంగంపై కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీలు సభలోనే అభ్యంతరం వ్యక్తం చేశారు. ట్రేడ్ డీల్ తో భారత్ కు ఎలాంటి నష్టం లేదని వివరించారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలు దేశాన్ని అవమానించేలా ఉన్నాయని మండిపడ్డారు. ఈ క్రమంలోనే రాహుల్ గాంధీ లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలంటూ నోటీసు ఇచ్చారు.

# పార్టీ లైన్ దాటితే చూస్తూ ఊరుకోబోం..

- మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా పార్టీతోనే ఆయనకు గుర్తింపు వచ్చిందని, వ్యక్తిగతంగా ఆయన జీరో అనే విషయాన్ని గుర్తించాలంటూ పల్లా శ్రీనివాస్ హితవు పలికారు. అది గుర్తించి నడుచుకోవాలని సూచించారు.పార్టీ లైన్ దాటితే ఉపేక్షించబోమని టీడీపీ అధినేత చంద్రబాబు ఆదేశాలను కొలికపూడికి తెలియజేశారు. వాట్సప్ స్టేటస్ లతో ఎవరిపై పోరాటం చేస్తున్నారని పల్లా ఆయనను నిలదీశారు. మందలించినా కూడా పద్ధతి మార్చుకోకుంటే పార్టీ ఆయనను ఎమ్మెల్యేగా గుర్తించడం మానేస్తుందని స్పష్టం చేశారు. కాగా, అనుభవరాహిత్యం వల్లే పొరపాట్లు జరుగుతున్నాయని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ వివరణ ఇచ్చారు. సీనియర్లు తనకు మార్గనిర్దేశం చేయాలని ఆయన కోరారు.

# మండలిలో మాటల యుద్ధం..

- మొదటి పేజి తరువాయి

అధికార పక్షం మా ఆరోపణలు తప్పని రుజువు చేస్తే, మా మాటలు వెనక్కి తీసుకుని సారీ చెబుతాం" అని బొత్స స్పష్టం చేశారు. అలాగే గత 19 నెలల్లో 60 ఏళ్లు నిండిన వారికి ఎన్ని కొత్త పింఛన్లు ఇచ్చారని, తాము పెట్టిన అర్హత నిబంధనలను ఏమైనా మార్చారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు.బొత్స ఆరోపణలకు మంత్రి కొలుసు పార్థసారథి అంతే దీటుగా స్పందించారు. బొత్స సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు ప్రకటించారు. 'తల్లికి వందనం' నిధులు నియోజకవర్గాలు, జిల్లాల వారీగా పంపిణీ చేసినట్లు పత్రాలతో సహా నిరూపిస్తామని, ఒకవేళ రుజువు చేయలేకపోతే ఏ శిక్షకైనా సిద్ధమని ప్రతిసవాల్ విసిరారు. 'అన్నదాత సుఖీభవ' కింద 48 లక్షల మందికి లబ్ధి చేకూరితే, "ఒక్కరికీ పడలేదు" అనడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. "నేను ఛాలెంజ్ చేస్తున్నా. రండి చెక్ చేద్దాం" అంటూ బొత్సను చర్చకు ఆహ్వానించారు.

ఈ చర్చలో పింఛన్ల అంశంపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జోక్యం చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 20 నెలల్లో

ఒక్క పింఛనూ తొలగించలేదని స్పష్టం చేశారు. 4.7 లక్షల మరణాల కారణంగా 2.7 లక్షల పింఛన్లు ఆగిపోయాయని, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 63.2 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నామని వివరణ ఇచ్చారు. మొత్తం మీద, సంక్షేమ పథకాల అమలు విషయంలో ఇరుపక్షాల ఆరోపణలు, ప్రత్యారోపణలతో మండలిలో రాజకీయ వేడి కొనసాగుతోంది.

# 85% కంటిచూపు కోల్పోయిన ఇమ్రాన్ ఖాన్

- మొదటి పేజి తరువాయి

సిబ్బంది అమానవీయంగా ప్రవర్తిస్తున్నారని సమాచారం. జైలు గదిలో సుదీర్ఘకాలంగా ఒంటరిగా ఉంచడంతో ఆయన కంటి చూపు కోల్పోతున్నారని, ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తోందని తెలిసింది. ఈ మేరకు సుప్రీం కోర్టు నియమించిన న్యాయవాది పరిశీలనలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. ఈ పరిణామాలపై స్పందించిన సుప్రీం కోర్టు, వెంటనే ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించింది. మూడు, నాలుగు నెలల క్రితం వరకు తన కుడి కన్ను చూపు సరిగ్గానే ఉందని, ఆ తర్వాత మసకగా కనిపించడం మొదలైందని న్యాయవాదితో ఇమ్రాన్ ఖాన్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని జైలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోలేదన్నారు. దాంతో పరిస్థితి విషమించి పూర్తిగా కంటిచూపు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని న్యాయవాదికి వివరించారు. ప్రస్తుతం తన కుడికన్ను 85 శాతం చూపు కోల్పోయినట్లు చెప్పారు.

**'కామరూప' పిశాచి.. ఎవరీ జెఫ్రీ ఎప్‌స్టీన్?**

ఇమ్రాన్ ఖాన్‌ను జైల్లో ఏకాంతంగా ఉంచడంతోపాటు ఆయనకు సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించడం లేదని, కుటుంబీకులను కూడా కలవకుండా జైలు అధికారులు అడ్డుకుంటున్నారని ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే కోర్టు నియమించిన అమికస్ క్యూరీ.. జైల్లో ఉన్న ఇమ్రాన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలను వివరిస్తూ కోర్టుకు నివేదిక సమర్పించారు. రెండున్నరేళ్లుగా ఒంటరిగా గదిలో ఉంచారని, దీంతో మానసికంగా, శారీరక సమస్యలు ఎదుర్కొంటున్నారని అందులో పేర్కొన్నారు.

# అడవుల్లోని గిరిజన గ్రామాలకు 'సంజీవని' డ్రోన్లు.. ఏపీలో సరికొత్త వైద్య సేవలు!

- మొదటి పేజి తరువాయి

డ్రోన్ల పైలట్ ప్రాజెక్టును అల్లూరి సీతారామరాజు జిల్లాలో విజయవంతంగా నిర్వహించారు. వాగులు, వంకలు, కొండలు, కోనలు దాటుకుని ఆసుపత్రులకు వెళ్లే గిరిజన గ్రామాల ప్రజలకు ఇప్పుడు ఈ డ్రోన్లు ప్రాణదాతలుగా మారాయి. అల్లూరి జిల్లాలోని 2,191 గిరిజన గ్రామాలకు సరైన రవాణా సదుపాయాలు లేకపోవడంతో... అత్యవసర పరిస్థితుల్లో రోగులను, గర్భిణులను డోలీల ద్వారా కిలోమీటర్ల దూరం మోసుకెళ్లడం జరుగుతోంది. ఈ ప్రయాణంలో జరిగే ఆలస్యం వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోతుండటం కూడా తెలిసిందే. ఈ నేపథ్యంలో బెంగళూరుకు చెందిన రెడ్ వింగ్ సంస్థతో కలిసి డ్రోన్ల సేవలను కూటమి ప్రభుత్వం ప్రారంభించింది. ఆసుపత్రులకు వెళ్లడానికి గంటల సమయం పట్టే ప్రాంతాలకు కేవలం 15 నుంచి 20 నిమిషాల్లోనే అత్యవసర మందులను డ్రోన్లు అందజేస్తాయి. ఇవి సాధారణ డ్రోన్ల మాదిరి కాకుండా... శాటిలైట్ ట్రాకింగ్ తో ఆటోమేటెడ్ సాఫ్ట్ వేర్ తో పనిచేస్తాయి. 5 కేజీల బరువున్న మెడిసిన్స్, వ్యాక్సిన్స్, బ్లడ్ ప్యాకెట్స్, పాము కాటు మందులను చేరవేయడమే కాకుండా, అక్కడి రోగుల రక్త నమూనాలను పరీక్షల కోసం తిరిగి ఆసుపత్రికి తీసుకొస్తాయి. దీనివల్ల సకాలంలో వైద్యులు చికిత్స అందించడం సాధ్యమవుతుంది. పాడేరు డిగ్రీ కాలేజీని ప్రధాన హబ్ గా చేసుకుని ఈ డ్రోన్ ఆపరేషన్లను నిర్వహిస్తున్నారు.

# ఢిల్లీలో రేవంత్ రెడ్డి బిజీబిజీ..

- మొదటి పేజి తరువాయి

వివిధ విమానాశ్రయాల అభివద్ధి పనులకు సంబంధించిన అంశాలపై చర్చించారు.వరంగల్‌లోని మామునూరు విమానాశ్రయానికి సంబంధించి భూసేకరణ ప్రక్రియ పూర్తయిందని, ఈ క్రమంలో తదుపరి పనులు చేపట్టాలని కేంద్రమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. కొత్తగూడెం విమానాశ్రయానికి సంబంధించి పాల్వంచలో స్థలం గుర్తించామని తెలిపారు. ఓఎల్ఎస్ సర్వే, ఫీజబిలిటీ స్టడీ నిర్వహించాలని కోరారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించి, అదనంగా 249.82 ఎకరాలు కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కూడా కలిశారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన రైల్వే ప్రాజెక్టులపై ఆయనతో చర్చించారు. ముఖ్యమంత్రి నిన్న రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తదితరులతో భేటీ అయ్యారు.

# తిరుపతి లడ్డూ నెయ్యి: చంద్రబాబుపై భూమన ఆరోపణలు

- మొదటి పేజి తరువాయి

డెయిరీ ప్రొడక్ట్స్.. టీటీడీకి కేజీ నెయ్యిని రూ. 278 నుంచి రూ. 306 ధరలకే సరఫరా చేసిందని భూమన గుర్తుచేశారు. రూ. 300 లోపు నాణ్యమైన నెయ్యి ఎలా వస్తుందని ఇప్పుడు ప్రశ్నిస్తున్న చంద్రబాబు, ఆనాడు సరఫరా చేసిన నెయ్యి నాణ్యతపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఆశ్చర్యకరంగా, ఎన్డీయే అధికారంలోకి వచ్చాక మళ్లీ అదే యూనిట్ సరఫరాదారుగా వచ్చి, ఇప్పుడు కేజీ నెయ్యిని ఏకంగా రూ. 658కి సరఫరా చేస్తోందని భూమన ఆరోపించారు. చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన తర్వాత హెరిటేజ్ తయారీ యూనిట్, కర్ణాటకకు చెందిన మరో సంస్థతో కలిసి టీటీడీకి నెయ్యి సరఫరా చేస్తోందని తెలిపారు. గతంలో రూ. 278కి సరఫరా చేసినప్పుడు నాణ్యమైనదిగా భావించి, ఇప్పుడు ధరను రూ. 658కి ఎలా పెంచారని.. దీని వెనుక ఏదైనా వ్యాపార ఒప్పందం ఉందా అని సీఎం సమాధానం చెప్పాలని భూమన నిలదీశారు. గతంలో చంద్రబాబు హయాంలో ఈ రెండు యూనిట్లు 40 లక్షల కేజీలకు పైగా నెయ్యి సరఫరా చేసినట్లు సీబీఐ ఛార్జ్‌షీట్‌లో ఉందని, దీనిపై ఆయన వివరణ ఇవ్వాలని భూమన డిమాండ్ చేశారు.

# సంక్రాంతి లక్కీడ్రా కేసులో అంబటికి రిమాండ్

మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత అంబటి రాంబాబుకు మరో కేసులో రిమాండ్ పడింది. 2023లో సత్తెనపల్లిలో సంక్రాంతి సంబరాల సందర్భంగా నిర్వహించిన లక్కీ డ్రా కేసులో గుంటూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ కోర్టు ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. వైసీపీ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న సమయంలో, 2023 జనవరిలో అంబటి రాంబాబు సంక్రాంతి సంబరాల పేరుతో లక్కీ డ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా వాలంటీర్ల ద్వారా పింఛనుదారుల నుంచి రూ.200 చొప్పున అక్రమంగా వసూలు చేసి, వారికి బలవంతంగా లాటరీ టికెట్లు అంటగట్టారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై జనసేన పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు కోర్టులో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.ప్రస్తుతం మరో కేసులో రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న అంబటిని, పోలీసులు పీటీ వారెంట్‌పై ఇవాళ గుంటూరు కోర్టులో హాజరుపరిచారు. కేసు వివరాలను పరిశీలించిన న్యాయమూర్తి ఎం. కుముదిని, ఆయనకు 14 రోజుల రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. కోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో అంబటిని తిరిగి రాజమండ్రి జైలుకు తరలించారు.సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యల కేసులో బెయిల్ లభించగా, గతేడాది మెడికల్ కాలేజీ అంశంపై నిర్వహించిన ఆందోళనల్లో పోలీసులతో దురుసుగా ప్రవర్తించారన్న కేసులోనూ ఆయనకు బెయిల్ లభించింది. ఈ రెండు కేసుల్లో బెయిల్ రావడంతో అంబటి విడుదల కావడం లాంఛనమేనని అందరూ అనుకున్నారు. అయితే, పోలీసులు సంక్రాంతి లక్కీ డ్రా కేసులో పీటీ వారెంట్ పై కోర్టును ఆశ్రయించగా, న్యాయమూర్తి రిమాండ్ విధించడంతో అంబటికి నిరాశే మిగిలింది. తాజా రిమాండ్‌తో ఆయన విడుదల ఆగిపోయింది.

# కాకాణికి నోటీసులు జారీ చేసిన పోలీసులు

- మొదటి పేజి తరువాయి

ఆయనకు నెల్లూరు జిల్లా కోవూరు పోలీసులు నోటీసులు జారీ చేశారు. గుమ్మలదిన్నెలో బాలిక మృతిపై నిరాధార ఆరోపణలు చేశారని, ఈ నెల 14న ఉదయం 11 గంటలకు విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పోలీసులు పేర్కొన్నారు. నెల్లూరులోని ఆయన నివాసంలో నోటీసులు అందజేశారు. నోటీసులపై కాకాణి ఇంకా స్పందించాల్సి ఉంది. మరోవైపు, నెల్లూరు జిల్లాలో జరిగిన అక్రమ మైనింగ్ కేసులో కాకాణి ఇప్పటికే జైలుకు వెళ్లిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆయన బెయిల్ పై బయట ఉన్నారు. బెయిల్ పై బయటకు వచ్చినప్పటి నుంచి ఆయన కూటమి ప్రభుత్వంపై విమర్శల దాడిని మరింత పెంచారు.

# మిలాన్, సిటీ పరేడ్ ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష





- 18 నాటికి అన్ని పనులు పూర్తి చేయాలి
- సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 12 :** అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ --2026 నిర్వహణలో భాగంగా మిగిలిన ఏర్పాట్లన్నీ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి ప్రతిష్టాత్మక ఈ కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని సూచించా రు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీతో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో, ఐఎఫ్ఆ ర్--2026లో భాగంగా ఫిబ్రవరి 17 నుంచి 20 వరకు జరగనున్న మిలాన్, ఐయాన్స్ కాన్‌క్లేవ్, సిటీ పరేడ్ తదితర కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్లపై కలెక్టర్ విస్తృతంగా చర్చించారు. ఇప్పటివరకు వివిధ శాఖలు చేపట్టిన చర్యలపై ఆరా తీశారు. సమన్వయ లోపం లేకుండా ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని స్పష్టం చేశారు. భారత రాష్ట్రపతి, కేంద్ర రక్షణ శాఖ మంత్రి, రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి తదితర ప్రముఖుల పర్యటనల నేపథ్యంలో ప్రోటోకాల్, గ్రీన్ రూమ్స్ తదితర ఏర్పాట్లలో ప్రత్యేక జాగ్రత్త లు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

భద్రతా దృష్ట్యా ఫిషింగ్ బోట్ జెట్టీలోని పడవల ను తాత్కాలికంగా ఇతర ప్రాంతాలకు తరలిం చాలని మత్స్యశాఖ జేడీకి ఆదేశించారు. తీర భద్రతపై కోస్ట్ గార్డు, మెరైన్ పోలీసుల సమన్వ యంతో పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. మిలాన్ విలేజ్‌లో స్టాళ్ల ఏర్పాటు, సిటీ పరేడ్ రోజు సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాల ప్రదర్శన వంటి అంశాల్లో టూరిజం శాఖ తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

ఫిబ్రవరి 18న జరగనున్న ఫుల్ డ్రెస్సు రిహార్స ల్స్ నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని గడువు నిర్దేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పటిష్టమైన బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆర్అండ్‌బీ అధికారులకు, ప్రజల రాకపోకలను దృష్టిలో పెట్టుకుని సరిపడా బస్సులు, హోల్డింగ్ పాయింట్లు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికా రులకు సూచించారు. వుడా పార్కు, సెంట్రల్ పార్కు, గురజాడ కళాక్షేత్రం, తెన్నేటి పార్కు, సమతా హాస్టల్ ప్రాంగణాల్లో హోల్డింగ్ పాయిం ట్ల వద్ద ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని వీఎంఆర్‌డీఏ అధికారులకు తెలిపారు. బీచ్ ప్రాంతాల్లో విస్తృతంగా సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేసి, వీక్షణకు అనువుగా ఎన్‌క్లోజర్లలో ఎల్ఈడీలు ఏర్పాటు చేయాలని జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. ప్రజల కోసం తగిన మెడికల్ క్యాంపులు, అంబులెన్సులు ఏర్పాటు చేయాలని, కంటింజెంట్ ఆసుపత్రులను గుర్తిం చి సిద్ధంగా ఉంచాలని వైద్యాధికారులకు సూచించారు. ఐఎన్ఎస్ డేగా నుంచి మారుతి జంక్షన్ వరకు జరుగుతున్న వంతెన, రోడ్డు పనులను వేగంగా పూర్తి చేయాలని, అగ్నిమా పక శాఖ ఆధ్వర్యంలో అవసరమైన చోట్ల అగ్ని మాపక యంత్రాలు సిద్ధంగా ఉంచాలని తెలి పారు. హెచ్‌పీసీఎల్ పరిధిలో కూడా అగ్నిమా పక ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని చెప్పా రు. ప్రజలకు సరిపడా టాయిలెట్లు, తాగునీటి వసతులు కల్పించాలని, విమానాశ్రయంలో రిసెప్షన్ డెస్క్ ఏర్పాటు చేయాలని, విశ్వప్రియ ఫంక్షన్ హాల్ వద్ద జాయింట్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీసీపీలు మేరీ ప్రశాంతి, మణికంఠ, నేవీ కమాండర్ వై.కే. కిశోర్, ఇన్‌చార్జి డీఆర్వో సత్తిబాబు, విశాఖప ట్నం ఆర్డీవో సుధాసాగర్, ఏడీసీపీలు, ఎస్‌డీసీ లు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలి...!







**సిఐటియు నేత సూరిబాబు డిమాండ్**

**కొయ్యూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 12:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని సిఐటియు నేత ఎఫ్ సూరిబాబు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన దేశవ్యాప్త సమ్మెలో సిఐటియు ఆధ్వర్యంలో జరిగింది

ఈ సమ్మె లో అంగన్వాడీ వర్కర్స్, ఆశ,సిహెచ్ డబ్ల్యు, మిడ్డే మీల్స్, వివో ఏ లు తదితర కార్మికులు హాజరయ్యారు

సమ్మె సందర్భంగా ర్యాలీ అనంతరం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సమ్మెను ఉద్దేశించి సీఐటీయూ నాయకులు సూరిబాబు మాట్లాడుతూ...కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని దుయ్యబట్టరు ఇప్పటికే లేబర్ కోడ్లను అమలు చేయడం వలన కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉన్నాయని కార్మికులకు సమ్మె ధర్నాలు మాట్లాడే హక్కు కోల్పోయారని లేబర్ కోడ్ అమలు చేయడం వలన కార్మిక వర్గాన్ని మరింత దోచుకోవడానికి అవకాశం ఉన్నదని అన్నారు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు

అలాగే స్కీం వర్కర్లైన అంగన్వాడి ఆశ సిహెచ్ డబ్ల్యు మిడ్ డే మీల్స్ కాంట్రాక్ట్ ఔట్సోర్సెస్ ఉద్యోగులు చేత వెట్టిచాకిరి చేయించి తక్కువ వేతనాలు ఇస్తున్నారని అన్నారు కనీస వేతనాలు అమలు చేయడం లేదని సమాన పనికి సమానం వేతనం ఇవ్వడం లేదని సుప్రీంకోర్టు ఇంటర్నేషనల్ లేబర్ కోర్టు ఆర్థిక కమిటీ ఆదేశాలు ఉన్నప్పటికీ కనీస వేతనాలు అమలు చేయకపోవడం చాలా దుర్మార్గమని విమర్శించారు స్కీము వర్కులందరికీ కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని జీతములో సగం రిటైర్మెంట్ కి పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని స్కీం వర్కర్లకి అమలు చేయాలని సిహెచ్ డబ్ల్యు లు ఆశా వర్కర్లుగా మార్చాలని డిమాండ్ చేశారు

మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరు విబి జి రామ్ జి పథకం గా అవసరం ఏముందని అన్నారు. జాతిపిత స్వతంత్రం తెచ్చిన గాంధీ పేరు మార్చవలసిన అవసరం ఏముందని ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలని పేరుతో కొత్త చట్టాన్ని తీసుకొచ్చారని ప్రజలందరూ చైతన్యవంతమై కొత్త చట్టాన్ని రద్దు చేయించవలసిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. కొత్త చట్టాన్ని రద్దు చేసి పాత చట్టమే ఉంచాలని అలా కాకపోతే పని హక్కు కోల్పోతారని అన్నారు. కార్మికులు కర్షకులు అందరూ ఐక్యమై పోరాటం చేస్తే తప్ప మన సమస్యలు పరిష్కారం కావని కార్మికులందరూ గమనించాలని విజ్ఞప్తి చేశారు రాబోయే కాలంలో పోరాటాలు ఉధృతం చేస్తామని కార్మికుల అందరూ ఐక్యంగా పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు

ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అప్పలనాయుడు, తులబడ ప్రసాద్, బొంజన్న, అంగన్వాడీ లీడర్స్ అచ్చియమ్మ. ముత్యాలమ్మ, అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు

# లేబర్ కోడ్స్ రద్దయ్యే వరకు పోరాడుతాం.. సిహెచ్ నర్సింగరావు.







**విశాఖ తూర్పు,పెన్ పవర్, ఫిబ్రవరి 12:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి నాలుగు లేబర్ కోడ్స్ రద్దయ్య వరకు ఎలాంటి పోరాటాల కైనా కార్మిక వర్గం సిద్ధంగా ఉందని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చినటువంటి నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ వసంత గనులు కేటాయించాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని, ఆశ అంగనవాడి అంగన్వాడి మధ్యాహ్నం భోజనం పథకం వివోఏ, ఆర్పీ, స్కూల్ శానిటేషన్ వర్కర్స్, నేషనల్ హెల్త్ మిషన్ లో పని చేస్తున్నటువంటి వారందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని, అసంఘటిత రంగ కార్మికులైన ఆటో ముఠా తోపుడుబల్లు భవనిర్మాణ కార్మికులు షాపింగ్ మాల్స్ పెట్రోల్ బంక్ హాస్పిటల్స్ తదితర వారందరికీ పిఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ తో కూడిన సమగ్ర చట్టం చేయాలని కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఇతర అనేక డిమాండ్లతో లక్ష్మివారం జీవీఎంసీ అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ ప్రదర్శన నిర్వహించారు. అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె జరిగింది. సమ్మె సందర్భంగా సరస్వతీ పార్కు నుండి జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు వేలాదిమంది కార్మికులతో భారీ కార్మిక ప్రదర్శన జరిగింది. అనంతరం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద జరిగిన బహిరంగ సభను ఉద్దేశించి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల లాభాల కోసం కార్మిక వర్గాన్ని తాకట్టు పెడుతుంది అన్నారు. బ్రిటిష్ కాలంలోనే పోరాడి సాధించుకున్నటువంటి కార్మిక చట్టాలను కార్పొరేట్ల ప్రయోజనాల కోసం 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకువచ్చిందన్నారు. ఈ లేబర్ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు ఇప్పటివరకు అనుభవిస్తున్న హక్కులన్నీ కోల్పోతారు. సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు,ఎనిమిది గంటల పని దినం, ఉద్యోగ భద్రత సెలవులు తదితర అంశాలన్నీ కోల్పోయి యాజమాన్యాల కనుసైగల్లో పని చేయాల్సి వస్తుందన్నారు. ఎనిమిది గంటల పని దినాన్ని 14 గంటలకు మార్చాలని, ఫిక్సెడ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ పేరుతో శాశ్వత ఉద్యోగాలు లేకుండా చేయాలని మోడీ ప్రభుత్వం చేస్తుందన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశంలో ఉన్నటువంటి కార్మిక వర్గం యావత్తు ఏకత్రాటిపై వచ్చి ఈరోజు సమ్మెకు పిలిపిచ్చాయన్నారు ఈ సమ్మెలో 30 కోట్ల మంది కార్మికులు దేశవ్యాప్తంగా పాల్గొన్నారు. కోల్ ఇండియాలో ఉన్నటువంటి ఆరు లక్షల మంది ఈ సమ్మెలో పాల్గొన్నారు. మన విశాఖ నగరంలో మున్సిపల్ కమిషనరే స్వయంగా ఈరోజు కార్మికులు సమ్మె చేస్తున్నారని చెత్తని బయట వేయవద్దని ప్రకటించారు అంటే మున్సిపల్ కార్మికుల పోరాట ఐక్యతకి అది చిహ్నం అన్నారు. అలాగే విశాఖ జిల్లాలో బ్యాంకులు, ఎల్ఐసి, జిఐసి, బిఎస్ఎన్ఎల్ వంటి ఉద్యోగులతో పాటు ఆశ, అంగనవాడి,వివోఏ, ఆర్పిలు పూర్తిగా పనులు బందు చేశారన్నారు. ఇంకా అనేక ప్రభుత్వ ప్రైవేటు సంస్థలు మూతపడ్డాయని అనేకచోట్ల సమ్మెకు సంఘీభావంగా ప్రదర్శనలు ధర్నాలు జరిగాయన్నారు. యిప్పటికైనా మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్ లు రద్దు చేయకపోతే ఎలాంటి పోరాటాల కైనా కార్మిక వర్గం సిద్ధంగా ఉందని, పోరాటాలతో సాధించుకున్న హక్కులను పోరాటాలతోనే నిలబెట్టుకుంటామని తెలిపారు.

ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ, ఐఎన్టీయూసీ జిల్లా కార్యదర్శి నాగభూషణం, ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు సిఐటియు ఎఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆర్కే ఎస్ వి కుమార్, జీజేఎస్ అచ్యుతరావు లు మాట్లాడుతూ దేశంలో మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు కార్మిక ప్రయోజనాలను తాకట్టు పెట్టి కార్పొరేట్ల ప్రయోజనాల కోసం పనిచేస్తుందన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటుపరం చేయడం, సహజ వనరులు అన్నింటిని కార్పొరేట్ల కట్టబెట్టడం జరుగుతుందన్నారు. వీటికి వ్యతిరేకంగా దేశంలో ఉండే కార్మిక వర్గంతో పాటు రైతులు వ్యవసాయ కార్మికులు, విద్యార్థులు, యువకులు మహిళలు సమస్త ప్రజానీకం పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశంలో ఎన్నడూ లేనంత ఐక్యంగా కార్మిక వర్గం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. కార్మికులకు ఏ హక్కులు లేకుండా చేయడం కోసమే ఈ లేబర్ కోడ్స్ తీసుకువచ్చారన్నారు. ఇవి రద్దు అవ్వకపోతే కార్మికులు బానిసల్లా మారుతారు అన్నారు. ఈ సభలో ఏపీఎఫ్ టు యు నాయకులు దేవా, సి ఎఫ్ టి యు ఐ నాయకులు దాసరి శ్రీనివాస్, ఏ ఐ యు టి యు సి నాయకురాలు ప్రమీల, రైల్వే లోకో రన్నింగ్ స్టాఫ్ డివిజనల్ కార్యదర్శి భోలేనాథ్, ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు వసంతరావు, మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు పి వెంకట్ రెడ్డి, తదితరులు మాట్లాడారు. ఈ సభకు సిఐటియు ఉపాధ్యక్షురాలు పి.మణి, ఏఐటీయుసీ జిల్లా అధ్యక్షులు ఎం మన్మధరావు అధ్యక్షత వహించారు. ఈ సమ్మెకు సంఘీభావంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం జగ్గు నాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె రెహమాన్ సంఘీభావం తెలిపారు, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం, అఖిల భారత మహిళా సమాఖ్య నాయకులు సమ్మె ప్రదర్శనలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

ఈ సమ్మె ర్యాలీలో మున్సిపల్, ముఠా కార్మికులు స్కీం వర్కర్స్ అయిన ఆశ, అంగన్వాడి, వివోఏ, ఆర్ పి యూనియన్ల నాయకులు యు రాజు, నూకరాజు, ఎం సుబ్బారావు, పద్మ, మేరీ, వెంకటలక్ష్మి, బృందా, శోభా, అపర్ణ, కంచమ్మ, ఝాన్సీ, మంగశ్రీ లు, తోపాటు ఎఫ్‌టబ నాయకులు జగన్, వెంకట్రావు, చంద్రశేఖర్, చిన్నప్పుడు, సీతా, ఏఐటీయూసీ నాయకులు వామన మూర్తి, నాగభూషణం, కాసుబాబు, రవణమ్మ,నాయకులు మంత్రి రాజశేఖర్, రామచంద్రరావు, నాయకులు పి. లక్ష్మి, తిరుపతిరావు, రామకృష్ణ, వెంకటరావు లతో పాటు వేలాది మంది కార్మికులు పాల్గొన్నారు.



# రామతీర్థంలో శివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

* భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశం



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, నెల్లిమర్ల. ఫిబ్రవరి 12 :** జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన నెల్లిమర్ల మండలం రామతీర్థం శ్రీ సీతారామ స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని, భక్తుల క్యూ లైన్లను పర్యవేక్షించిన ఆయన, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ?శివరాత్రి నాడు ఆలయానికి పోటెత్తే సామాన్య భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. తాగునీరు, నీడ, పారిశుధ్యం, పార్కింగ్ మరియు భద్రతా పరమైన అంశాల్లో ఎక్కడా రాజీ పడకూడదని అధికారులను ఆదేశించారు. శివాలయాన్ని కూడా సందర్శించి క్యూలైన్లను పరిశీలించారు. వేడుకలు ప్రశాంతంగా జరిగేలా అన్ని విభాగాల సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. సందర్భంగా శ్రీ సీతారామస్వామి వారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్డీవో డి. కీర్తి, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ శిరీష, ఆలయ ఈవో శ్రీనివాసరావు, తహశీల్దార్ శ్రీకాంత్, స్థానిక ఎంపీడీఓ కె.రామకృష్ణరాజు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చిన్నారుల గుండెకు వైద్యుల భరోసా.

బలగ ఆసుపత్రిలో గుండె జబ్బుల నిర్ధారణ శిబిరం



**స్టాఫ్ రిపోర్టర్, శ్రీకాకుళం. ఫిబ్రవరి 12:**పుట్టుకతోనే గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న చిన్నారుల పాలిట జిల్లా బాల్య ఆరోగ్య సంరక్షణ కేంద్రం అభయమిచ్చింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. అనిత ఆదేశాల మేరకు, బలగలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో బుధవారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆర్.బి.యస్.కె. ప్రోగ్రాం అధికారి డాక్టర్ శివరంజని, పీడియాట్రిక్ విభాగం అధిపతి డాక్టర్ పి.రాము ఈ శిబిర పర్యవేక్షణ బాధ్యతలు చేపట్టారు.

ఉచితంగా గుండె పరీక్షలు

ఈ శిబిరంలో విశాఖపట్నం మెడికవర్ ఆసుపత్రికి చెందిన పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ డాక్టర్ అశోక్ రాజు చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అత్యాధునిక పరికరాలతో ఉచితంగా 2డి ఎకో, కార్డియోగ్రఫీ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుండె సమస్యలు తీవ్రంగా ఉన్న చిన్నారులను గుర్తించి, వారికి మెడికవర్ ఆసుపత్రిలో శస్త్రచికిత్సలు నిర్వహిస్తామని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా ఈ ఆపరేషన్లు పూర్తిగా ఉచితంగా జరుగుతాయని ఆయన స్పష్టం చేశారు.

రేపు టెక్కలిలో శిబిరం

జిల్లా వ్యాప్తంగా ఉన్న బాధితుల సౌకర్యార్థం.. ఈ నెల 13న టెక్కలి జిల్లా ఆసుపత్రిలోని డీఈఐసీ కేంద్రంలో మరో వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో పీడియాట్రీషియన్ డాక్టర్ నూక చైతన్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సంకాడ సచివాలయాన్ని సందర్శించిన ఎంపీడీఓ బిహెచ్వి రమణబాబు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఫిబ్రవరి 12**: గూడెం కొత్తవీధి మండలం సంకాడ గ్రామ సచివాలయాన్ని ఎంపీడీఓ బి.హెచ్.వి. రమణబాబు గురు వారం సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందితో సమావేశమై, ప్రభుత్వ పథకాల అమలులో మరింత చురుకుదనం చూపాలని ఆదేశించారు. ప్రత్యేకంగా ఈ-క్రాప్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని, రైతుల వివరాలను సకాలంలో నమోదు చేసి ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా సేవలు అందించాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. సచివాలయానికి వచ్చే ప్రజలకు సమయానికి సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి పని బాధ్యతతో నిర్వహించాలని ఎంపీడీఓ రమణబాబు సూచించారు.

# స్థానిక ఎన్నికలకు జనసేన సిద్ధం కావాలి: డాక్టర్ వంపూరు గంగులయ్య పిలుపు



**స్టాఫ్ రిపోర్టర్ పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,ఫిబ్రవరి 12:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు సమగ్రంగా సిద్ధం కావాలని ఆ పార్టీ పాడేరు ఇన్‌చార్జి, రాష్ట్ర జానపద కళలు, సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరు గంగులయ్య పిలుపునిచ్చారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో 'పల్లె పండగ--అడవి తల్లి బాట' వంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను ప్రతి ఇంటికీ చేర్చే విధంగా ప్రచారం చేయాలని నాయకులకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలంగా నిలవాలంటే బూత్ స్థాయి నుంచి నాయకత్వాన్ని బలోపేతం చేయాలని, క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని గంగులయ్య పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై స్పష్టమైన అవగాహనతో ముందుకు సాగి, గ్రామ స్థాయిలో పార్టీ ప్రభావాన్ని పెంచాలని సూచించారు. గూడెం కొత్తవీధి మండల జనసేన పార్టీ నాయకులతో ప్రత్యేకంగా సమావేశమై స్థానిక సమస్యలు, పార్టీ విస్తరణ, ఎన్నికల వ్యూహాలపై చర్చించారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి కృషి చేయాలని, స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీకే వీధి మండలం నుంచి అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గొర్లె వీర వెంకట్,జనసేన పార్టీ నాయకులు మార్క్, గబులంగి గణేష్,రఘు వంశీ,ఊలం ఈశ్వర్,జి.పరమేష్,విరోజీ త్రిమూర్తులు,వసుపరీ ప్రసాద్,సర్పంచ్ కృష్ణ వంశీ, వీర మహిళలు, జన సైనికులు పాల్గొన్నారు.

# మా భూ సమస్యలు పరిష్కరించండి సార్...!

తహశీల్దార్ ను కలిసిన వైసిపి సర్పంచ్ చంద్రరావు

**కొయ్యూరు,పెన్ పవర్ ఫిబ్రవరి 12:** మండలంలోని అంతాడ పంచాయితీ పరిధిలో ఉన్న భూ సమస్యలు పరిష్కరించాలని తాసిల్దార్ అంత ఆడ సర్పంచ్ సుర్ల చంద్రరావు కోరారు. గురువారం తాసిల్దార్ మురళి బాబును మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువా కప్పి సన్మానించారు. అనంతరం మా పంచాయతీలో ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలని తాసిల్దారును సర్పంచ్ కోరారు. సానుకూలంగా స్పందించి త్వరలోనే పంచాయతీ కి వచ్చి భూ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాంగి కన్నబాబు,



కొర్రు వీర్రాజు, పాంగి చిన్నసన్యాసి రావు, కూడా సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

# భూ తగాదా పరిష్కారం -- మండల స్థాయి సమన్వయ సమావేశం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 12:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల తాహసిల్దార్ కార్యాలయంలో గురువారం మండల స్థాయి కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ హెచ్. అన్నాజీ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. మండలంలోని రింతాడ గ్రామానికి చెందిన సాకేరి లింగన్న, సాకేరి బాబురావు మధ్య నెలకొన్న భూ తగాదాను అధికారులు, పెద్దల సమక్షంలో చర్చించి పరిష్కరించారు. పరస్పర అవగాహనతో సమస్యను ముగించుకోవాలని సంబంధిత పక్షాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జీకే వీధి ఎస్సై సురేష్, డిప్యూటీ ఎంపీడీవో జగదీష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. మండల పరిధిలో ఇలాంటి సమస్యలను చట్టబద్ధంగా, శాంతియుతంగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

# దద్దుగుల గ్రామంలో ఏడు పూరిల్లు దగ్ధం....



**నాతవరం పెన్ పవర్ (ఫిబ్రవరి 12):** మండలం లో గల సరుగుడు పంచాయతీ శివారు దద్దుగుల గ్రామంలో గురువారం మధ్యాహ్నం 7 పూరిల్లు అగ్నిప్రమాదంలో దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో బట్టలు,టీవీలు ఇతర నిత్యవసర సరుకులు తో పాటు గిరిజనులు ఇళ్లల్లో దాచుకున్న సుమారు 1,50,000 నగదు కూడా కాలి బూడిదయ్యాయి. అదేవిదంగా గిరిజనులు ఇల్లు దగ్గర కొల్లాల్లో పెంచుకుంటున్న నాటు కోళ్లు కూడా అగ్నికి ఆహుతి అయ్యాయి. దీంతో పూర్తిగా నిరాశరలైన గిరిజనులు కన్నీర, మున్నేరు అవుతున్నారు. దద్దుగుల గ్రామంలో వాణి ఫంక్షన్లో గ్యాస్ లీక్ అవ్వడం వల్ల ఈ ఏడు పూరీల్లు దగ్ధమైనట్లు గిరిజనులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎస్ఐ తారకేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది హుటా హుటిన దద్దువుల గ్రామం వెళ్లి గిరిజనులను వాదార్చరు.

# స్థానిక ఎన్నికలకు జనసేన సిద్ధం కావాలి: డాక్టర్ వంపూరు గంగులయ్య పిలుపు



**స్టాఫ్ రిపోర్టర్ పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,ఫిబ్రవరి 12:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు సమగ్రంగా సిద్ధం కావాలని ఆ పార్టీ పాడేరు ఇన్‌చార్జి, రాష్ట్ర జానపద కళలు, సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరు గంగులయ్య పిలుపునిచ్చారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో 'పల్లె పండగ--అడవి తల్లి బాట' వంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను ప్రతి ఇంటికీ చేర్చే విధంగా ప్రచారం చేయాలని నాయకులకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలంగా నిలవాలంటే బూత్ స్థాయి నుంచి నాయకత్వాన్ని బలోపేతం చేయాలని, క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని గంగులయ్య పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై స్పష్టమైన అవగాహనతో ముందుకు సాగి, గ్రామ స్థాయిలో పార్టీ ప్రభావాన్ని పెంచాలని సూచించారు. గూడెం కొత్తవీధి మండల జనసేన పార్టీ నాయకులతో ప్రత్యేకంగా సమావేశమై స్థానిక సమస్యలు, పార్టీ విస్తరణ, ఎన్నికల వ్యూహాలపై చర్చించారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి కృషి చేయాలని, స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీకే వీధి మండలం నుంచి అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గొర్లె వీర వెంకట్,జనసేన పార్టీ నాయకులు మార్క్, గబులంగి గణేష్,రఘు వంశీ,ఊలం ఈశ్వర్,జి.పరమేష్,విరోజీ త్రిమూర్తులు,వసుపరీ ప్రసాద్,సర్పంచ్ కృష్ణ వంశీ, వీర మహిళలు, జన సైనికులు పాల్గొన్నారు.

# కారులో తరలిస్తున్న 100 కిలోల గంజాయి స్వాధీనం

పల్నాడు జిల్లాకు చెందిన ముగ్గురు అరెస్ట్

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఫిబ్రవరి12**:గూడెం కొత్తవీధి మండలం సీలేరు పరిధిలోని చిత్రకొండ జంక్షన్ వద్ద పోలీసులు నిర్వహించిన వాహనాల తనిఖీలలో భారీగా గంజాయి పట్టుబడింది. కారులో తరలిస్తున్న సుమారు 100 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేయడం జరిగిందని సీలేరు ఎస్సై యాసిన్ తెలిపారు. వారు అందించిన వివరాల ప్రకారం గురువారం సీలేరు ప్రాంతంలో పోలీసులు సాధారణ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా వెళ్తున్న కారును ఆపి తనిఖీ చేయగా అందులో గంజాయి సంచులు బయటపడ్డాయి. ఒడిశా రాష్ట్రంలోని మల్కనగిరి జిల్లా చింతలడోలి ప్రాంతంలో గంజాయిని కొనుగోలు చేసి మైదాన ప్రాంతానికి తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. అరెస్టైన ముగ్గురు పల్నాడు జిల్లాకు చెందినవారని ఎస్ఐ తెలిపారు. నిందితులను అదుపులోకి తీసుకుని,



కారుతో పాటు గంజాయిని సీజ్ చేసి కోర్టుకు తరలించినట్లు సీలేరు ఎస్ఐ యాసీన్ వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

# తహశీల్దార్, మంప ఎస్సై ను కలిసిన టిడిపి నేతలు...!



**కొయ్యూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 12:** కొయ్యూరు తాసిల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మండలటిడిపి నేతలు. గురువారం తాసిల్దార్ కార్యాలయంలో నూతనంగా నియమితులైన తాసిల్దార్ మురళి బాబును మర్యాదపూర్వకంగా కలిసి మండలంలోని పలు సమస్యలను వివరించారు. అనంతరం తాసిల్దార్ ను దుస్సాలువ కప్పి సన్మానించారు. అనంతరం మంప ఎస్సై సి దరి శ్రీనివాసుని మర్యాదపూర్వకంగా కలిసి మండలంలోని పలు సమస్యలను ఆయనకు వివరించారు. అనంతరం ఎస్సైని సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కాకూరు చంద్రరావు, మాజీ జెడ్పిటిసి గాడి శ్రీరామ్మూర్తి, కొయ్యూరు సర్పంచ్ మాకాడ బాలరాజు, రాజేంద్రపాలెం సర్పంచ్ సింహాచలం, టిడిపి నేతలు రొంగలి గోవింద్, కురుజు శీను బాబు, సురబోయిన చిన్ని బాబు, తదితరులు పాల్గొన్నారు.

# గూడెం పాతవీధిలో 24 కిలోల గంజాయి పట్టివేత

రాజమండ్రికి చెందిన యువకుడు అరెస్ట్ -- బైకు స్వాధీనం

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 12**:అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం గూడెం పాతవీధి వద్ద పోలీసులు నిర్వహించిన వాహనాల తనిఖీలలో 24 కిలోల గంజాయి పట్టుబడింది. రాజమండ్రికి చెందిన తేజ అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల ప్రకారం మండల కేంద్రంలోని గూడెం పాతవీధి వద్ద పోలీసులు సాధారణ తనిఖీలు చేపట్టారు. ఈ సమయంలో అనుమానాస్పదంగా వెళ్తున్న బైకును ఆపి తనిఖీ చేయగా, అందులో అక్రమంగా తరలిస్తున్న 24 కిలోల గంజాయి బయటపడింది. దీంతో బైకుతో పాటు గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టుకు తరలించినట్లు గూడెం కొత్తవీధి ఎస్ఐ సురేష్ తెలిపారు. సీఐ సుధాకర్ సారథ్యంలో కేసు దర్యాప్తు కొనసాగుతోందన్నారు. మండల పరిధిలో ఎవరైనా గంజాయిని అక్రమంగా రవాణా చేసినట్లయితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.



# ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలతో విద్యార్థులకు ఆర్థిక ఉపశమనం





**బకాయిల విడుదలకు కృతజ్ఞతగా విశాఖలో భారీ కేక్ కటింగ్**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 12 :**విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలుగా రూ.1,20 0 కోట్లు విడుదల చేసిన రాష్ట్ర మానవ వనరు లు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి కృత జ్ఞతలు తెలుపుతూ విశాఖ నగరంలో ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు.డాబా గార్డెన్స్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముందు గా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. అనంతరం వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ , టీడీపీ విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ అధ్య క్షులు సి.హెచ్. పట్టాభిరామ్ , పార్టీ ప్రధాన కార్యదర్శి నొడగల కృష్ణ కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ, విద్యా ర్థులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడు దల చేసిన మంత్రి నారా లోకేష్ కి రాష్ట్రవ్యా ప్తంగా ఉన్న విద్యార్థుల తరఫున హృదయపూ ర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. పెండింగ్ బకాయిల మంజూరుతో విద్యార్థులు, వారి కుటుంబాలకు ఆర్థిక ఉపశమనం లభించింద న్నారు. విద్యా వ్యవస్థ బలోపేతానికి కట్టుబడి పనిచేస్తున్న నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.మంత్రి నారా లోకేష్ ఎల్ల ప్పుడూ విద్యార్థుల పక్షాన నిలబడే నాయకుడని, యువత అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నార ని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకు న్న నాయకుడిగా ఆయన నిలిచారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో విద్యకు అత్యున్నత ప్రాధా న్యం ఇచ్చిన నిర్ణయం ప్రశంసనీయమని అభిప్రా యపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులు జరగక విద్యా ర్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు.

టీడీపీ విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు సి.హెచ్. పట్టాభిరామ్ మాట్లా డుతూ, విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి అండగా నిలిచిన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కె. రూప , కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కోట నరేష్ , టీడీపీ కమిటీ సభ్యులు పోతన్న రెడ్డి , సభ్యురాలు జి. సత్య, జనసేన నాయకులు డాక్టర్ మర్రివేముల శ్రీనివాస్ , రాజేష్, పోతు ప్రసాద్ టీఎన్ఎస్ఎఫ్ నాయకులు బోండా రవి, గౌస్, శివ తదితరులు పాల్గొ న్నా రు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరై ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం బెలూన్లు ఎగురవేసి, మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు జరిపారు.

## ఆర్మ్డ్ రిజర్వు పోలీసుల సమస్యల పరిష్కారానికే "పోలీసు దర్బార్"

✸ విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్






**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విజయనగరం. పిబ్రవరి 12 :** విజయనగరం జిల్లా ఆర్మ్డ్ రిజర్వు పోలీసుల సమస్యలను తెలుసుకొని, వాటిని పరిష్కరించేందుకు ఫిబ్రవరి 12న పోలీసు పరేడ్ గ్రౌండులో "పోలీసు దర్బార్" (మీతో.. మీ ఎస్పీ)ను నిర్వహించారు.

పోలీసు సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తానని, అందుకు అవసరమైన చర్యలు చేపడతామని జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్ అన్నారు. విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించే పోలీసు సిబ్బందికి రివార్డులు అందజేస్తానని, వారి సేవలకు తగిన గౌరవాన్ని కల్పిస్తానన్నారు. పోలీసులకు అందాల్సిన సంక్షేమ కార్యక్రమాలు, తన పరిధిలో అందాల్సిన ఆర్థిక బెనిఫిట్స్ ను తక్షణమే మంజూరు చేసేందుకు కృషి చేస్తానన్నారు. పోలీసు సిబ్బంది జన్మ దినం లేదా పెండ్లి రోజున కుటుంబంతో ఆనందంగా గడిపేందుకు అవకాశం కల్పించేందుకు పెర్మిషను మంజూరు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. పోలీసు విధులను నిర్వహించేటప్పుడు నిష్పక్షపాతంగా, అంకిత భావం, నిజాయితీతో వ్యవహరించి, ప్రజలకు మరింత చేరువ కావాలన్నారు. ఆర్మ్డ్ రిజర్వు పోలీసుల విధుల్లో మరింత నైపుణ్యాన్ని సాధించేందుకు ప్రతీ ఏడాది పునశ్చరణ తరగతులు (మొబిలైజేషను) నిర్వహిస్తున్నామన్నారు. ప్రతీ ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకొనేందుకు ప్రతీ రోజూ కొంత సమయాన్ని కేటాయించి వ్యాయామం, వాకింగు, యోగ పట్ల శ్రద్ధ పెట్టాలన్నారు. విధులు నిర్వహించగా మిగిలిన సమయాన్ని కుటుంబంతో గడిపేందుకు వినియోగించాలన్నారు. చెడు వ్యసనాలకు స్వస్తి పలకాలని, అనవసర విషయాలకు సమయం కేటాయించి, విలువైన సమయాన్ని వృధా చేసుకోవద్దని పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ సూచించారు. అదే విధంగా వ్యక్తిగత భద్రత, కుటుంబ భద్రత పట్ల శ్రద్ధ చూపాలని, ద్విచక్ర వాహనంపై వెళ్ళే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇతర కుటుంబ సభ్యులు కూడా హెల్మెట్ ధరించే విధంగా చూడాలని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అన్నారు.

అనంతరం, ఆర్మ్డ్ రిజర్వు పోలీసులతో జిల్లా ఎస్పీ మమేకమై, వారి వ్యక్తిగత, వృత్తిపరమైన సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. పోలీసు సిబ్బంది సంక్షేమానికి చేపట్టాల్సిన చర్యలు, విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలను, ఇబ్బందులను జిల్లా ఎస్పీ గారి దృష్టికి తీసుకొనిరాగా, వాటి పరిష్కారానికి జిల్లా ఎస్పీ అక్కడికక్కడే చర్యలు చేపట్టడంతో సిబ్బంది తమ హర్షాన్ని వ్యక్తం చేసారు. తన పరిధిలో లేని అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళి పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. పోలీసు సిబ్బందికి ఉద్యోగోన్నతులు పొందే విధంగాను, ఇంక్రిమెంట్లు పొందే విధంగా చీఫ్ ఆఫీసుతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపి, సిబ్బంది సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపడతామన్న భరోసాను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, విద్యాసాగర్, రిజర్వు ఇన్స్పెక్టర్లు ఎన్.గోపాల నాయుడు, ఆర్.రమేష్ కుమార్, పి.శ్రీనివాసరావు, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు కే.శ్రీనివాసరావు మరియు ఇతర పోలీసు అధికారులు, ఆర్మ్డ్ రిజర్వు సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రగిరి గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల ఆకస్మిక తనిఖీ



**భవన నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని ఆదేశం**

**ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, గుమ్మలక్ష్మీపురం. ఫిబ్రవరి 12 :** గుమ్మలక్ష్మీపురం మండలం భద్రగిరిలోని గిరిజన సంక్షేమ పి.టి.జి బాలికల నివాస పాఠశాలను గురువారం ఇంచార్జి ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా

విద్యార్థినుల విద్యా ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా పి.టి.జి గ్రూపునకు చెందిన బాలికల విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రధానోపాధ్యాయులను కోరారు.

పాఠశాల ప్రాంగణం, వంటశాల,వసతి గదులను పరిశీలించి విద్యార్థినులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను,విద్యార్థినులకు అందుతున్న వసతులను ఆయన నిశితంగా పరిశీలించారు. పాఠశాల అభివృద్ధి పనుల్లో భాగంగా జరుగుతున్న నూతన నిర్మాణాలను తనిఖీ చేశారు. భవన నిర్మాణ నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని కాంట్రాక్టర్లను, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నిర్దేశించిన గడువులోగా నిర్మాణ పనులన్నీ పూర్తి చేసి, విద్యార్థినులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక చట్టాలపై ముంచంగిపుట్టులో తీవ్ర నిరసన






✸ **లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి, కార్మికులకు 26 వేలు వేతనాలు చెల్లించాలి.**

✸ **సిపిఎం మండల కార్యదర్శి కొర్ర త్రినాద్, సిఐటియు మండల కార్యదర్శి కొర్ర శంకర్రావు. గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎం ఎం శ్రీను.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఫిబ్రవరి 12.** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కార్మికులందరికీ కనీస వేతనం 26వేలు చెల్లించాలి సిఐటియు ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండల కేంద్రంలో జరిగిన కార్మికుల సమ్మెలో సిపిఎం మండల కార్యదర్శి కొర్ర త్రినాథ్, సిఐటియు మండల కార్యదర్శి కొర్ర శంకర్రావు, గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎం ఎం శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం కళ్యాణ మండపంలో జరిగిన కార్మికుల సమావేశంలో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్స్ లను తక్షణమే రద్దు చేయాలని, కార్మికులందరికీ కనీస వేతనం 26 వేలు చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, పంట రుణాలు నష్ట పరిహారాలు చెల్లించలన్నారు. ఉపాధి హామీ చట్టం పటిష్టంగా అమలు చేసి 2వందల రోజుల పని దినాలు కల్పించి, రోజుకి 600 రూపాయలు వేతనాలు చెల్లించాలన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలనీ, ఉద్యోగులకు ఆన్లైన్ పేరిట ప్రభుత్వం ఒత్తిడి తెస్తోందని, సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం కార్మికులకు వేతనాలు చెల్లించాల్సిందే అన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేయక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి నరసయ్య, సిఐటియు, సిపిఎం, అంగన్వాడి, ఆశ వర్కర్ల యూనియన్ నాయకులు భీమరాజు, దొంబ్రు, జీనబంధు, సత్యవతి, గంగా భవాని, ఈశ్వరి, శాంతమ్మ, వివిధ సంఘాల కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గాజువాకలో ట్రేడ్ యూనియన్ ల సమ్మె విజయవంతం




**గాజువాక :పెన్ పవర్ ,ఫిబ్రవరి 12** అఖిల పక్ష ట్రేడ్ యూనియన్స్ అఖిలభారత సమ్మె గాజువాకలో ప్రశాంతంగా సక్సెస్ అయింది. జివిఎంసి గాజువాక జోన్లో ఉన్న పర్మినెంట్ , కాంట్రాక్టు వర్కర్స్ పెద్ద ఎత్తున మహిళా కార్మికులు పాల్గొన్నారు. ఆటో, ముఠా, బిల్డింగు, అసంఘటిత కార్మికులు, రైల్వే వేగన్ ఆటోనగర్ కంపెనీ వర్కర్స్ పాల్గొన్నారు. కొత్త గాజువాక నుండి పాత గాజువాక జంక్షన్ సిఐటియు జెండా పార్క్ వరకు ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం బహిరంగ సభ ఏర్పాటు చేశారు. నాయకులు గొలగాని అప్పారావు, ఎం. రాంబాబు, కె. ఎం. శ్రీనివాస్, సత్యనారాయణ, గొలగాని నాయుడు మాట్లాడుతూ, మోడీ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికుల చట్టాలను మారుస్తూ, లేబర్ కోడ్స్ తీసుకొచ్చింది. కార్మికులు 8 గంటల పనిని 12 గంటలు మార్పు చేసింది. కొత్త ఫార్ములా వలన జీతాలు తగ్గిస్తారు. సమ్మె చేసే హక్కు కోల్పోతారు. పోరాడే యూనియన్లు పరిస్థితి ప్రశ్నార్ధకం అవుతాది. బ్రిటీష్ పాలన వారసులు పాలన గా ఉంది. ప్రజాస్వామ్యంకు కుంటు పడుతుంది. అసంఘటిత కార్మికులు, రైతాంగం,వ్యవసాయ కూలీలకు తీవ్రంగా నష్టం కల్గుతుంది. అని అన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## ఉద్యోగ విరమణ చేసిన హోంగార్డుకు ఆర్థిక చేయూత

4.07 లక్షల చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి.



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం. ఫిబ్రవరి 12 :** జిల్లా పోలీసు శాఖలో హోంగార్డుగా సేవలందించి ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన హోంగార్డు కె.శంకర్ రావుకు ఆర్థిక చేయూతగా 4లక్షల 7వేల రూపాయల చెక్కును జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేశారు. జిల్లాలో హోంగార్డు సిబ్బంది స్వచ్ఛందంగా తమ ఒక్క రోజు డ్యూటీ అలవెన్సును విరాళంగా సమకూర్చి ఈ మొత్తాన్ని సేకరించి అందించారు. కె.శంకర్ రావు పోలీసు శాఖలో అంకితభావంతో, నిబద్ధతతో విధులు నిర్వహించారని ప్రశంసించారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. రిటైర్డ్ హోంగార్డుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు హోంగార్డులు స్వచ్ఛందగా ముందుకు వచ్చి తమ ఒక్క రోజు డ్యూటీ అలవెన్సును అందించడం అభినందనీయమని తెలిపారు. ఇటువంటి చర్యలు పోలీసు కుటుంబంలో ఐకమత్యాన్ని పెంపొందించడమే కాకుండా, అవసర సమయాల్లో పరస్పరం అండగా ఉన్నామనే నమ్మకాన్ని బలపరుస్తాయని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు కార్యాలయ పరిపాలన అధికారి సి.హెచ్. గోపినాథ్, హోంగార్డు ఆర్ఎస్ఐ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## గోశాల నిర్మాణాలను పరిశీలించిన అధికారులు.



**కొయ్యూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 12:** మండలంలోని వెలగల పాలెం పంచాయితీ పరిధిలో మూడు గోశాలలను పరిశీలించిన అధికారులు. గురువారం 33 పంచాయితీలకు గాను 15 గోశాలలు మాత్రమే పూర్తి కాగా అందులోని వెలగల పాలెం పంచాయితీలో కొత్తపాలెం, రావి మాను పాలెం, సీకాయ పాలెం పూర్తి అవడంతో ప్రాజెక్ట్ అధికారిని తిరుమణి శ్రీ పూజ ఆదేశాలతో పశువైద్యాధికారి రాజేష్ తో పాటు అధికారులు వెళ్లి పరిశీలించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో ఈ గోశాలలు నిర్మించారని, 300 కుటుంబాలకు ఉపాధి కల్పించడం ఉద్దేశంతో 80 శాతం రాయితీ కల్పించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలగల పాలెం సర్పంచ్ ఇరువాడ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## 87వ వార్డ్ లో ఫుట్ పాత్ పనులు ప్రారంభించిన బోండా



**గాజువాక : పెన్ పవర్ ,ఫిబ్రవరి 12** మహా విశాఖ నగర పాలక సంస్థ 87వ వార్డ్ పరిధి వడ్లపూడి ప్రాంతం నుండి ఫుట్ పాత్ పనులు ప్రారంభించారు . పనులను రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాధం పరిశీలించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ హైవే నుండి గాంధీ బొమ్మ జంక్షన్ వరకు ఇరువైపులా ఫుట్ పాత్ పనులకు జీవీఎంసీ నిధులు మంజూరు చేయించుకోవడం జరిగింది. అందులో భాగంగా వడ్లపూడి హైవే నుండి పనులు ప్రారంభం అయ్యాయని సంబంధిత అధికారులను కలిసి పనుల పట్ల నాణ్యత తగ్గకుండా పనులు పూర్తి చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ హాస్పిటల్ కమిటీ చైర్మన్ రాజన్ రాజు, కడుపుట్ల శ్రీను, విశ్వేశ్వరరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అంజి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 12:**అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్త వీధి మండలం జీకే వీధి పంచాయతీకి చెందిన ఉప సర్పంచ్, సీనియర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు అరికట్ల ఆంజనేయులు (అంజి) గురువారం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిను తాడేపల్లి పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక ప్రజా సమస్యలపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరస విశ్వేశ్వర రాజు తదితర పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు.

## ఇగ్లో రోజెన్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ గేట్ కి తాళలు వేసి సీజ్ చేసిన గాజువాక జెడ్సి శేషాద్రి, ఆర్వో రామ్ నారాయణ



**గాజువాక :పెన్ పవర్ ,ఫిబ్రవరి 12 :**జీవీఎంసీ పరిధి 76వ వార్డు సర్దార్ నెస్ట్ రోడ్డులో ఉన్న ఇగ్లో రోజెన్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ జీవీఎంసీకి ఎనిమిది లక్షల రూపాయలు టాక్స్ బకాయి ఉండటంతో ఈరోజు జీవీఎంసీ జోనల్ కమీషనర్ శేషాద్రి, ఆర్వో రామ్ నారాయణ, ఆర్ఐలు శివ, రెడ్డి మోహన్ సమక్షంలో సీజ్ చేసారు.

## బంగారుమెట్ట బాలికల పాఠశాల హెచ్ఎం సస్పెన్షన్

- పాడేరు ఐటీడిఏ ప్రాజెక్టు అధికారిణి తిరుమణి శ్రీ పూజా.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఫిబ్రవరి 12.**మండలంలోని బంగారుమెట్ట జీటీడబ్ల్యూఏ బాలికల ఆశ్రమ పాఠశాల హెచ్ఎం ను పాడేరు ఐటిఐ ప్రాజెక్ట్ అధికారి, జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ సస్పెండ్ చేశారు. గురువారం పాడేరు ఐటీడిఏ ప్రాజెక్టు అధికారిణి జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా పాఠశాలను తనిఖీ చేశారు. ఈ పర్యటనలో పాఠశాల పనితీరుపై ఆమె తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ?పాఠశాలలో తరగతి గదులకు వెళ్లి విద్యార్థినులతో వ్యక్తిగతంగా మాట్లాడారు. వారికి అందుతున్న వసతులు, ఎదుర్కొంటున్న సమస్యలు, చదువుల గురించి ఆరా తీశారు. విద్యార్థినులకు పాఠాలు సరిగ్గా అర్థం కావడం లేదని బోధన సక్రమంగా సాగడం లేదని ఆమె పరిశీలనలో తేలింది.? విద్యా ప్రమాణాలు పాటించడంలో వైఫల్యం, పాఠశాల నిర్వహణలో లోపాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పాఠశాల హెచ్ఎం ను తక్షణమే సస్పెండ్ చేస్తూ ఐటీడిఏ ప్రాజెక్టు అధికారిణి ఉత్తర్వులు జారీ చేశారు. ?మిగిలిన పాఠశాల ఉపాధ్యాయులందరినీ తీవ్రంగా మందలిస్తూ, బోధనలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని, పనితీరులో మార్పు రాకపోతే కఠిన చర్యలు తప్పవని ఆమె స్పష్టం చేశారు.

# పిపిపి విధానంతో ఆదివాసీ హక్కులపై దాడి



- రాష్ట్ర కూటమి ప్రభుత్వ ఆలోచన తక్షణమే విరమించు కోవాలి.
- ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి అల్లూరి జిల్లా చైర్మన్ రామారావుదొర డిమాండ్.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఫిబ్రవరి 12.**ఏజెన్సీ ప్రాంతంలో ప్రైవేట్ వ్యక్తులను పెట్టుబడులకు ఆహ్వానించడం చట్ట విరుద్ధమని, ఇది ఆదివాసీ హక్కులను భంగం కలిగిస్తుందని తక్షణమే రాష్ట్ర కూటమి ప్రభుత్వం అలాంటి ఆలోచన విరమింపచేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి అల్లూరి జిల్లా చైర్మన్ రామారావు దొర అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. అల్లూరి జిల్లా చింతపల్లి మండలం లంబసింగి ప్రాంతంలో పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ (పీపీపీ) విదానంలో పసుపు (సాఫ్రన్) పంటను ప్రవేశపెట్టమని ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా అధికారులను ఆదేశించడాన్ని రామారావు దొర తప్పుపట్టారు. ప్రభుత్వం ఉద్దేశం ప్రైవేట్ కంపెనీలను ప్రమోట్గి చేస్తూ ఆదివాసుల సంక్షేమం అభివృద్ధి గాలికి వదిలేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసులు పండించే ఆర్గానిక్ పసుపు పంటకు విదేశాల్లో కూడా మంచి గిరాకీ గుర్తింపు ఉందని కానీ ప్రభుత్వం తగిన గిట్టుబాటు ధర మార్కెట్ సదుపాయాలు కల్పించవలసి ఉందన్నారు. ఏజెన్సీలో ఒకటి నుండి రెండు సంవత్సరాలు కాల పరిమితిలో పసుపు పంట తీస్తారాని, ప్రైవేట్ సంస్థలకు అప్పాజెప్పితే స్వల్పకాలి వంగడాల పేరుతో అధిక దిగుబడి, లాభలా కోసం రాసాయానాలతో అలవాటు చేసి సంప్రదాయ వ్యవసాయ పద్ధతులను దారుణంగా దెబ్బతిస్తారన్నారు. రాష్ట్రంలో షెడ్యూల్డ్ ప్రాంతాల్లో అమల్లో ఉన్న 1/70 భూ బాధలాయింపు నిషేధ చట్టం, పెసా, అటవీ హక్కుల చట్టం, సమత కేసులో సుప్రీంకోర్టు చెప్పిన విషయాలను పక్కనపెట్టి ఏజెన్సీలో ప్రైవేట్ కంపెనీలను ప్రవేశపెట్టడం కారణంగా, ఆదివాసుల సంక్షేమానికి హాని కలగనుందన్నారు. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ప్రభుత్వం ప్రాజెక్టులు, పథకాలు చేపట్టేముందు, పీసా చట్టానికి అనుగుణంగా, స్థానిక ఆదివాసులతో గ్రామసభలు నిర్వహించి ముందస్తు అనుమతి తీసుకోవాలని అన్నారు. మెట్ట ప్రాంతాల్లో కొత్త వ్యవసాయ పద్ధతులపై శిక్షణ కలిగిస్తే, వారంతట వారే, వారికి లాభం కలిగే విధంగా, కొత్త వ్యవసాయ పద్ధతులను చేపట్టగలరని, అనేక వాణిజ్య పంటలకు, నీటి వసతి కల్పించి వ్యవసాయ యోగ్యంగా మార్చడానికి అనేక అవకాశాలు ఉన్నప్పటికీ వాటిపై దృష్టి పెట్టకుండా, పిపిపి విధానం ముసుగులో ఆదివాసుల భూములను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సమతా కేసులో 11-7-1997 న ఇచ్చిన తీర్పు ఆధారంగా, షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ప్రైవేట్ కంపెనీలను ప్రవేశపెట్టడం నిషేధించబడిందని, అధికమైన పెట్టుబడులు పెట్టి, సాఫ్రన్ వంటి వాణిజ్య పంటలను పండించి, గిట్టుబాటు ధరలకు అమ్మడంలో, ఇతర ప్రాంతాల్లో రైతులు సమస్యలను ఎదుర్కుంటున్నారని ప్రభుత్వం గుర్తించాలన్నారు. కాశ్మీరులో సఫ్రాన్ ఉత్పత్తి గణనియంగా తగ్గి, గత పదేళ్లలో 68 శాతం తగ్గి, సాఫ్రన్ పండించిన రైతులు నష్టపోయారని గుర్తు చేశారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వం స్పందించి గిరిజన ప్రాంతంలో బీపీ విధానం అమలు చేయకుండా తక్షణమే ఆలోచన విరమింప చేసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి మీడియా ప్రతినిది మణుగూరు బాబూజీ పాల్గొన్నారు.

## సిఐటియు పిలుపుతో పారిశ్రామిక సమ్మెవిజయవంతం



**తగరపువలస , పెన్ పవర్ , ఫెబ్రవరి 12:** దేశవ్యాప్త పారిశ్రామిక సమ్మెలో భాగంగా సిఐటియు గురువారం తగరపువలస పరిసర.ప్రాంతాలలో
భీమిలి జోన్ సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది సమ్మె పురస్కరించుకొని తగరపువలస జంక్షన్ లొ రాస్తా రోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. 78వ కార్పొరేటర్ గంగారావు మాట్లాడుతూ. 4 లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలి. అసంఘటత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి. ఆటో ముఠా క్వారీ కార్మికుల వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి. సమాన పనికి సమాన వేతనాలు ప్రకటించాలిస్కీం వర్కర్లందర్నీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికుల్ని పర్మనెంట్ చేయాలి కనీస వేతనాలు 26,000 చెల్లించాలి. పెంచిన పని గంటల విధానాలు కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే రద్దుచేసి విరమించుకోవాలి అన్ని రంగాలు అన్ని వర్గాలు కార్మికులకి ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యం కల్పించాలి పని భద్రత కల్పించాలి డిమాండ్ చేశారు ఈ సమ్మెలో ముఠా. ఆటో. తోపుడు బండ్లు. జీవీ ఎంసీ. క్వారీ. కాసర. లోడింగ్ . అన్లోడింగ్. బిల్డింగ్. గిగ్. బ్యాంకు. సెక్యూరిటీ. భవన నిర్మాణం. ఆశ. కార్మికులు సుమారు 600 మంది పాల్గొన్నారు. భీమిలి జోన్ అధ్యక్షులు ఆర్ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తన. విధానాలను. మార్పు చేయక పోతే అన్ని రంగాలను స్తంభింప చేస్తామని హెచ్చరించారు. సిఐటియు భవనం దగ్గరికి ముందుగానే కార్మికులు ఇచ్చేశారు చిట్టివలస బంతాట మైదానం నుండి కార్మికులు భారీ ఎత్తున కవాతులో పాల్గొని ఆంధ్ర బ్యాంకు. గొల్ల వీధి. పురవీధుల్లో ఎర్రజెండా రెపరెపలాడింది. తాత థియేటర్. మెయిన్ రోడ్డు రాములమ్మ థియేటర్ . అంబేద్కర్ జంక్షన్ ప్రాంతం ఎర్ర సముద్రంగా మారింది . ఈ కార్యక్రమంలో సిఐటియు జోన్ కార్యదర్శి. ఎస్ అప్పలనాయుడు. పెన్షన్ సంఘం కార్యదర్శి బాబాజీ. నేలతి. రాము. పి. సూర్యనారాయణ. పెంట రాజు. జి. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

## శ్రీహరిపురం ఎఫ్ఆర్యూ ఆసుపత్రి నిర్వహణలో తీవ్ర లోపాలు





- వారం రోజుల్లో సరిదిద్దకపోతే కఠిన చర్యలు
- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ హెచ్చరిక

**ములగాడ, పెన్ పవర్, ఫిబ్రవరి 12 :**శ్రీహరిపురం ఫస్ట్ రిఫరల్ యూనిట్ (ఎఫ్ఆర్ యూ) ఆసుపత్రి నిర్వహణలో తీవ్ర లోపాలు ఉన్నాయని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వారం రోజు లలోగా అన్ని లోపాలను సరిదిద్ది ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించకపోతే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. బుధ వారం రాత్రి జీవీఎంసీ వెస్ట్ జోన్ పరిధిలోని శ్రీహరిపురం ఎఫ్ఆర్యూ ఆసుపత్రిని కమిష నర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో అదనపు కమిషనర్ పి. నల్లనయ్య, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి. నరేష్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ జగదీశ్వర రావు, జోనల్ కమిషనర్ బి. హేమావతి పాల్గొన్నారు. ఆసుపత్రి మొత్తం కలియతిరిగిన కమిషనర్ పరిశుభ్రత లోపాలు, సిబ్బంది నిర్లక్ష్యం, సేవల లోపభూయిష్టతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్లు, మెడికల్ సిబ్బందితో మాట్లాడి రోజువారీ ఓపీ సంఖ్య, నిర్వహిస్తున్న ల్యాబ్ పరీక్షలు, మందుల సరఫరా, ఆపరేషన్ థియేటర్ నిర్వహణ వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ఆర్యూ ఆసుప త్రిని బెహరా సొసైటీ నిర్వహిస్తోందని, సిబ్బం దికి సకాలంలో జీతాలు కూడా చెల్లించడం లేదని సిబ్బంది కమిషనర్కు తెలిపారు. దీనిపై బెహరా సొసైటీ ప్రతినిధి డాక్టర్ రవితేజతో ఫోన్లో మాట్లాడిన కమిషనర్, ఆసుపత్రి పర్య వేక్షణలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని, డాక్టర్లు అందుబాటులో లేకపోవడం, ల్యాబ్ టెస్టులు, మందులు, ఆపరేషన్ థియేటర్, అవుట్ పేషెం ట్ సేవలు సరిగా నిర్వహించకపో వడంపై తీవ్రం గా మండిపడ్డారు. తల్లి, బిడ్డల ఆరోగ్య సంరక్షణే ప్రధాన లక్ష్యంగా ఎఫ్ఆర్యూ ఆసుపత్రులను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ గుర్తు చేశారు. ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఆసుపత్రుల్లో లోపాలు సహించబోమని స్పష్టం చేస్తూ, వారం రోజుల్లోగా అన్ని సమస్యలను సరిదిద్ది సమర్థ వంతమైన సేవలు అందించేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులో స్పందించకపోతే బెహరా సొసైటీపై తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కమిషనర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి, ప్రధాన వైద్యాధికారులకు ఆదేశాలు జారీ చేశారు.
అలాగే ఎఫ్ఆర్యూ ఆసుపత్రిలో మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చూడాలని, నిత్యం వైద్య పరీక్షలు నిర్వహించా లని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా తరచూ తనిఖీలు చేపట్టాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు.
ఈ తనిఖీ కార్యక్రమంలో సహాయక వైద్యాధికారి డాక్టర్ కృష్ణంరాజు, ఎన్యూహెచ్ఎం కోఆర్డి నేటర్ శశిభూషణ్, బెహరా సొసైటీ ఎఫ్ఆర్ యూ నిర్వాహకులు తదితర అధికారులు పాల్గొన్నారు.

## మన్యం మెప్మా పి.డి గా నాగభూషణరావు.



**గుమ్మలక్ష్మీపురం ఫిబ్రవరి 12 పెన్ పవర్.**పార్వతీ పురం మన్యం జిల్లా మెప్మా ప్రోజెక్టు డైరెక్టర్ గా బి.వి నాగభూషణరావు.సోమవారం పదవి బాధ్యత లు స్వీకరించారు. ఈయన కురుపాం మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా పనిచేస్తూ పదోన్నతి పై మెప్మా పి.డిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ సేవలు అందరూ సద్వినియోగం చేసుకునేందుకు,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించే స్వయం ఉపాధి అవకాశాలలను అర్హులైన వారందరికీ అందేలా తన వంతు కృషి చేస్తానని నాగభూషణరావు తెలిపారు.

## సీలేరు జల విద్యుత్ కేంద్రం స్విచ్యార్డు వద్ద ప్రమాదం

ఒప్పంద కార్మికుడు గంగిరి గణేష్ మృతి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 12:**సీలేరు జలవిద్యుత్ కేంద్రంలోని స్విచ్యార్డు వద్ద గురువారం ఘోర ప్రమాదం జరిగింది. సీలేరుకు చెందిన ఒప్పంద కార్మికుడు గంగిరి గణేష్ 220 కెవి ఫీడర్కు సాంకేతిక మరమ్మతులు చేస్తున్న సమయంలో ప్రమాదానికి గురయ్యాడు. వివరాల ప్రకారం స్విచ్యార్డు వద్ద నిర్వహిస్తున్న మరమ్మతుల సమయంలో గణేష్ రక్షణగా పెట్టుకున్న సేఫ్టీబెల్ట్ తెగిపోయి, సుమారు 15 అడుగుల ఎత్తు నుండి పడిపోయాడు. అతనికి తీవ్ర గాయాలు అయ్యాయి. సంఘటన చోటు ఉన్న ఇంజినీర్లు, సిబ్బంది వెంటనే గణేష్ను సీలేరు ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు అతనికి తక్షణ చికిత్స అందించినప్పటికీ, గణేష్ పరిస్థితి విషమంగా ఉండటంతో చింతపల్లి రిఫర్ చేశారు. కానీ చింతపల్లి చేరే మార్గంలోనే గణేష్ మృతి చెందినట్లు తెలిసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్లు సీలేరు ఎస్ఐ యాసీన్ తెలిపారు.

## ఫీజు రియింబర్స్మెంట్ పై విద్యార్థి లోకం హర్షం







**గాజువాక :పెన్ పవర్ ,ఫిబ్రవరి 12** కూటమి ప్రభుత్వం ఫీజు రియిం బర్స్మెంట్ ప్రకటించిన సందర్భంగా విశాఖ జిల్లా తెలుగుయువత పార్లమెంటరీ కమిటీ ఆధ్వర్యంలో గాజువాక కనితి రోడ్ లో కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా తెలుగు యువత పార్లమెంటరీ కమిటీ కార్యదర్శి ముల్లి పెంటిరాజు మాట్లాడుతూ..
రాష్ట్రంలో విద్యార్థులుకు మాటిచ్చి నిలబెట్టుకున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ. 1,200 కోట్లు విడుదల పట్ల మంత్రి నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలిపే కార్యక్రమం కళాశాల విద్యార్థులతో చేపట్టామని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వము నెరవేరుస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్క విద్యార్థి గుండె మీద చేయి వేసుకొని ప్రశాంతంగా చదువుకునే దిశగా పాలన కొనసాగుతుందని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు మనపురం గణపతి, 66వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గోమాడ వాసు, నాయకులు కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ నౌకల సమీక్ష ఏర్పాట్లపై వీఎమ్ఆర్డీఏ ఉన్నతస్థాయి సమీక్ష








**పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలి**

**ఛైర్పర్సన్ ప్రణవ్ గోపాల్, మహానగర కమిషనర్ ఎన్. తేజ్ భరత్**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 12 :**అంతర్జాతీయ నౌకల సమీక్ష--2026 నిర్వహణ నేపథ్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగ తిపై విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ ఛైర్పర్సన్ ఎంవి ప్రణవ్ గోపాల్, మహానగ ర కమిషనర్ ఎన్. తేజ్ భరత్ (భారత పరిపా లనా సేవల అధికారి) సమగ్రంగా సమీక్ష నిర్వ హించారు.వీఎమ్ఆర్డీఏ సమావేశ మందిరంలో జరిగిన ఈ సమావేశంలో ప్రణాళిక, సాంకేతిక, గణాంక, ఆస్తి నిర్వహణ విభాగాధిపతులు పాల్గొన్నారు.ఫిబ్రవరి 18, 19 తేదీల్లో జరగ నున్న అంతర్జాతీయ నౌకల సమీక్ష కార్యక్రమా నికి సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లు, ఎన్ఏడి ఎత్తైన వంతెన నిర్మాణంలో భాగమైన రైల్వే పైవంతెన నిర్మాణ పురోగతి, కైలాసగిరిపై అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన త్రిశూలం, డమరుకం నిర్మాణ పనులు, బృహత్తర ప్రణాళిక సవరణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఛైర్పర్సన్ శ్రీ ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ, సంస్థ ఆధ్వర్యంలోని మ్యూజియంలలో (సంగ్రహాలయాల్లో) పనులు ఇప్పటికే 90 నుంచి 95 శాతం వరకు పూర్త య్యాయని తెలిపారు. అంతర్జాతీయ నౌకల సమీక్ష తేదీలు సమీపిస్తున్న దృష్ట్యా మిగిలిన పనులను వేగవంతం చేసి తక్షణమే పూర్తి చే యాలని సంబంధిత అధికారులను ఆదేశించా రు.మహానగర కమిషనర్ ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ, అంతర్జాతీయ నౌకల సమీక్ష సందర్భంగా వీఎమ్ఆర్డీఏ పరిధిలోని పర్యాటక ప్రాంతాలను విదేశీ పర్యాటకులు సందర్శించను న్నందున వారికి సంస్థ తరఫున ఆత్మీయ ఆతి థ్యం అందేలా ఏర్పాట్లు చేయాలని సూచించా రు. ముఖ్యంగా త్రాగునీటి సౌకర్యాలు సమృద్ధి గా అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

అనంతరం ఇటీవల మరణించిన ఇద్దరు తోట మాలీల కుటుంబాలకు మానవతా దృక్పథంతో ఛైర్పర్సన్, మహానగర కమిషనర్ లు చెరో మూడు లక్షల రూపాయల చొప్పున నగదు సహాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు.

ఈ సమీక్షా సమావేశంలో సంయుక్త కమిషనర్ శ్రీ రమేష్, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, ప్రధాన గణాంకాధికారి హరిప్రసాద్, ఆస్తి నిర్వ హణ అధికారి దయానిధి, పర్యవేక్షక ఇంజనీర్లు శ్రీ భవానీ శంకర్, మధుసూదన రావు, ప్రణాళిక అధికారులు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, పరిపాలనాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం,నైపుణ్యం పై శిక్షణ

**గాజువాక :పెన్ పవర్ ,ఫిబ్రవరి 12**

విజ్ఞాన్ దువ్వాడలో 20 రోజుల నైపుణ్య మరియు ఉద్యమిత అభివృద్ధి ఈఎస్డీపీ కార్యక్రమం

విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఆటోనమస్, దువ్వాడలో యువత మరియు విద్యార్థులకు సాంకేతికపరిజ్ఞానం మరియు ఉద్యమిత నైపుణ్యాలను అందించేందుకు 20 రోజుల ఉద్యమిత మరియు నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం ను నిర్వహిస్తోందని కళాశాల యాజమాన్యం తెలిపారు . ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో, కేంద్ర ప్రభుత్వ ఆర్ఏఎమ్పీ పథకం ద్వారా, జేఎన్టీయూ గురజాడ విజయనగరం అమలులో నిర్వహించబడుతోంది.

ఈ కార్యక్రమం ద్వారా పాల్గొనే వారికి ప్రాయోగిక శిక్షణ, ప్రత్యక్ష అనుభవం మరియు ఉద్యమిత దృక్పథంపై సమగ్ర అవగాహన కల్పించబడుతుంది. ఇది వారి ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచడమే కాకుండా, స్వయం ఉపాధి అవకాశాలను కూడా అభివృద్ధి చేసుకోవడానికి దోహదపడుతుంది.

ఈ కార్యక్రమం ఫిబ్రవరి 16 తేదీ నుండి విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రాంగణంలో ప్రారంభమవుతుంది. విద్యార్థులు మరియు యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ నైపుణ్యాలను మరియు ఉద్యమిత దృక్పథాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని కోరుకుంటున్నాము.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. జె. సుధాకర్ , రెక్టర్ డా. వి. మధుసూధనరావు యువతకు ఉపాధి మరియు స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.

## మార్చి 14 న జాతీయ లోక్ అదాలత్

**పెండింగ్ కేసులకు వేగవంతమైన పరిష్కారానికి అవకాశం**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 12 :**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిధిలోని అన్ని న్యాయస్థానాల్లో 2026 మార్చి 14వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ చిన్నంశెట్టి రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ జాతీయ లోక్ అదాలత్లో న్యాయస్థానాల్లో పెండింగ్లో ఉన్న అనేక రకాల కేసులను పర స్పర అంగీకారంతో పరిష్కరించుకునే అవకాశం కల్పించనున్నట్లు ఆయన వెల్లడించారు. ము ఖ్యంగా సివిల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకింగ్ వివాదాలు, మోటార్ వాహన ప్రమా దాలకు సంబంధించిన నష్ట పరిహార కేసులు, నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ చట్టం సెక్షన్ 138 కింద నమోదైన కేసులు, బ్యాంకు మరియు మనీ రికవరీ కేసులు, భూసేకరణకు సంబం ధించిన వివాదాలు, కార్మిక మరియు కుటుంబ తగాదాలు (విడాకులు మినహా), పారిశ్రామిక వివాదాలు, రాజీకి అనుకూలమైన క్రిమినల్ కేసులు ఈ లోక్ అదాలత్లో పరిష్కారానికి తీసుకోనున్నట్లు తెలిపారు.న్యాయస్థానాల్లో దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన, తక్కువ ఖర్చుతో, స్నేహపూర్వక వాతావరణంలో పరిష్కరించుకునేందుకు ఈ లోక్ అదాలత్ మంచి అవకాశమని పేర్కొంటూ, కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రధాన న్యాయమూర్తి సూచిం చారు.జాతీయ లోక్ అదాలత్కు సంబంధించిన మరిన్ని వివరాలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, న్యాయ సేవా సదన్, విశాఖపట్నంను సంప్రదించవచ్చని తెలిపారు.ఫోన్ నంబర్లు: 0891-2560414, 2575046

ఇమెయిల్: జంంెజూఎశ్రీయిఏఋష్ట్రశీశీ.ఙశీఎ, ఎశ్రీయి.జంజూఏస్త్రఋఅశ్రీ.ఙశీఎ

అలాగే భీమిలి, గాజువాక, అనకాపల్లి, నర్సీపట్నం, ఎలమంచిలి, చోడవరం, మాడు గుల, అరకు, చింతపల్లి, పాడేరు మండల న్యాయ సేవా సంఘాల్లోనూ సమాచారాన్ని పొందవచ్చని ఆయన తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలి




**న్యాయమైన కార్మిక చట్టాల పరిరక్షణకై పోరాటాలకోసం సిద్ధం కావాలి**

**ఏఐటీయూసీ జిల్లా నాయకుడు పిల్లి వీర్రాజు**

**విశాఖ తూర్పు,పెన్ పవర్, ఫిబ్రవరి 12:** దేశభక్తి సార్వత్రిక సమ్మె సందర్భంగా ఆరిలోవ ఏరియా సమితి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రారంభమైన కార్మిక ప్రదర్శన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన సభలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు పిల్లి వీర్రాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సభనుదేశించి ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం రాక మునుపే బ్రిటిష్ రాజ్యంలోనే మొట్టమొదటి కార్మిక సంఘమైన ఏఐటియుసి ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు త్యాగాలు ప్రాణాలు అర్పించి 1926 నాటికి కార్మికులు సంఘాలు పెట్టుకునే హక్కునుబోనస్సు . పారిశ్రామిక వివాదాల చట్టం. కనీస వేతనాలు చట్టం. ఈఎస్ఐ. పిఎఫ్ వంట నీకు చట్టాలను సాధించుకున్నామని కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అత్యంత నిరంకుశంగా భారత శ్రామిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసే విధంగా పనిచేస్తుందని ఈ దుర్మార్గ వర్గాలకు వ్యతిరేకంగా న్యాయమైన కార్మిక చట్టాల పరిరక్షణ కోసం పోరాటాల సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

పరిశ్రమల లేఆఫ్, లాకౌట్, మూసివేతలకు వంద మంది కార్మికులు ఉన్నా ప్రభుత్వ అనుమతులుండాలి. లేబర్కోడ్ల ప్రకారం 300 మందిలోపు పరిశ్రమలకు అనుమతులు అక్కరలేదు. అంటే 80 శాతం పరిశ్రమల్లో యజమానులు ఇష్టా రాజ్యాంగ కంపెనీలు మూసివేయచ్చు.

ఇప్పటి వరకూ ఈఎస్ఐ వర్తించాలంటే 10 మంది ఒక యజమాని క్రింది పనిచేస్తుండాలి. దానిని 20 మందికి లేబర్ కోడ్స్లో మార్చారు. ఒక కాంట్రాక్టరు క్రింద ఇప్పటి వరకూ 20 మంది కార్మికుల పని చేస్తే ఈఎస్ఐ, పీఎఫ్, బోనస్, కనీస వేతనాలతో సహా అన్ని హక్కులు వర్తిస్తాయి. దానిని ఇప్పుడు 50 మంది మార్చారు. భవిష్యత్తులో కాంట్రాక్ట్ కార్మికులకు ఏ చట్టాలు వర్తించవు.

అనేక రాష్ట్రాల్లో ఉన్న సంక్షేమ బోర్డులన్నీ నేడు రద్దవుతాయి. ఉదా: కేరళ 40, తమిళనాడు 21 వగైరా. నిర్మాణం, మైన్స్, బీడి, ఉప్పు, లాంటి అనేక రంగాలకు ప్రత్యేక సెస్ ద్వారా కార్మిక సంక్షేమబోర్డులు నడుస్తున్నాయి. భవన ఇతర నిర్మాణం, మైన్స్, బీడి, ఉప్పు లాంటి అనేక రంగాలకు ప్రత్యేక సెస్ ద్వారా కార్మిక సంక్షేమబోర్డులు నడుస్తున్నాయి. విద్య, వైద్యం, వివాహం, ప్రసూతి వగైరాలకు యజమాన్యాలు చెల్లించే వేలకోట్ల రూపాయల సెస్లు ఇకపై లేబర్ కోడ్ల ప్రకారం యజమానులు ఇక చెల్లించనక్కరలేదు. కార్మిక సంక్షేమ బోర్డులు రద్దు అవుతాయి. యజమానులకు లాభం కోసమే ఈ లేబర్ కోడ్ లు మార్పు చేశారు. దీనివల్ల అసంఘటితనంగా కార్మికులు తీవ్రమైన నష్టం జరిగి జీవనం సాగించడమే కష్టమవుతుందని అన్నారు

కేంద్ర బీజేపీ ప్రభుత్వం 'ఉపాధిహామీ' పథకాన్ని ధ్వంసం చేసింది. ఇప్పటి వరకూ గ్రామీణ పేదలకు ఉన్న ఉపాధి గ్యారెంటీ పోయింది. ప్రాణాలు పోయినా అణువిద్యుత్ యజమాని ప్రజలకు నష్టపరిహారం ఇవ్వనక్కరలేదని అణువిద్యుత్తు చట్టాన్ని మార్చింది. విద్యుత్ (ప్రైవేట్, విత్తన సవరణ బిల్లులు పార్లమెంట్లో చట్టాలు కావడానికి సిద్ధంగా ఉన్నాయి.

లేబర్కోట్లు తనిఖీ వ్యవస్థను, నాశనం చేసింది. 'కార్మికులకు శిక్ష యజమానులకు రక్ష ఈకోడ్ల వల్ల లభించాయి.

కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు అమ్ముడుపోయింది. మన రాష్ట్రంలోని టీడీపీ, జనసేన, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు పార్లమెంట్లో లేబర్కోడ్లకు అనుకూలంగా ఓటువేశాయి. ఇప్పుడు లేబర్ కోడ్ లు అమలు చేయడానికి కూడా సిగ్గు లేకుండా వెనకాడడం లేదు. కనుక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతాంగం పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావడం ద్వారా ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. కార్యక్రమంలో కరక రమణ ఆటో యూనియన్ అధ్యక్షులు రాగోలు సింహాచలం.అశోక్ పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సిరిపురం గణేష్. శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## సౌర విద్యుత్ విస్తరణలో ఏపీఈపీడీసీఎల్కు జాతీయ స్థాయి గుర్తింపు

**రూ.27.76 కోట్ల కేంద్రప్రోత్సాహకం**

**148.7 మెగావాట్ల రూఫ్టాప్ సోలార్ ఏర్పాటు**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 12 :**ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకం అమలులో విశేష ప్రగతి సాధించిన ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) కు కేంద్ర ప్రభుత్వం రూ.27.76 కోట్ల ప్రోత్సాహకాన్ని మంజూరు చేసింది. 2024--25 ఆర్థిక సంవత్సరంలో గ్రిడ్కు అనుసంధానించిన రూఫ్టాప్ సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటులో సాధించిన గణనీయమైన విజయానికిగాను ఈ ప్రోత్సాహకం లభించింద ని ఏపీఈపీడీసీఎల్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి తెలిపారు.నూతన మరియు పునరుత్పాదక శక్తి మంత్రిత్వ శాఖ (ఎంఎన్ఆ ర్ఈ), భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా 14 విద్యుత్ పంపిణీ సంస్థలకు కలిపి రూ.1,422 కోట్లకు పైగా ప్రోత్సాహకాలను విడుదల చేయగా, అందులో ఏపీఈపీడీసీఎల్ ప్రధాన లబ్ధిదారుగా నిలిచింది. మహారాష్ట్రకు చెందిన ఎంఎస్ఈడీసీఎల్, గుజరాత్కు చెందిన పీజీవీసీఎల్, యూజీవీసీఎల్, డీజీవీసీఎల్, ఎంజీవీసీఎల్, టాటా పవర్--ఢిల్లీ, టీపీఎల్-- అహ్మదాబాద్, టీపీఎల్--సూరత్, బీఎస్ఈఎస్ యమునా పవర్ లిమిటెడ్, కేరళ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డ్, టీజీఎన్పీడీసీఎల్, జేవీవీఎన్ ఎల్--జైపూర్, నోయిడా పవర్ కంపెనీ లిమిటెడ్ వంటి సంస్థలకు కూడా ఈ ప్రోత్సాహకాలు అందాయి.ఏపీఈపీడీసీఎల్ పరిధిలో గృహ వినియోగదారుల వద్ద రూఫ్టాప్ సోలార్ ప్లాంట్ల స్థాపనలో నమోదైన వేగవంతమైన వృద్ధి కారణంగానే ఈ జాతీయ స్థాయి గుర్తింపు లభించిందని సీఎండి తెలిపారు. ఇప్పటివరకు 46,603 మంది గృహ వినియోగదారుల వద్ద 148.7 మెగావాట్ల సామర్థ్యంతో రూఫ్టాప్ సోలార్ వ్యవస్థలను విజయవంతంగా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి లభించిన ఈ ప్రోత్సాహక నిధులను మార్గద ర్శకాల ప్రకారం రాష్ట్రంలో పునరుత్పాదక శక్తి వినియోగాన్ని మరింతగా విస్తరించడానికి, వినియోగదారులకు నాణ్యమైన మరియు తక్కువ వ్యయంతో విద్యుత్ సరఫరా అందిం చడానికి వినియోగించనున్నట్లు తెలిపారు. అలాగే మరిన్ని గృహాల్లో రూఫ్టాప్ సోలార్ వ్యవస్థల ఏర్పాటు కోసం అవగాహన కార్యక్ర మాలను విస్తృతంగా నిర్వహిస్తున్నామని వెల్లడించారు.ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజనను సమర్థవంతంగా అమలు చేసి ఈ కేంద్ర ప్రోత్సాహకాన్ని సాధించడం ఏపీఈపీడీసీ ఎల్కు గర్వకారణమని సీఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి అన్నారు. రాబోయే రోజుల్లో రూఫ్టాప్ సోలార్ విస్తరణను మరింత వేగవంతం చేస్తూ, వినియోగదారులకు పారదర్శకమైన, సులభమై న సేవలను అందించడమే లక్ష్యంగా సంస్థ సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.పునరుత్పాదక శక్తి వినియోగాన్ని పెంపొందిస్తూ రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ దిశగా ముందుకు తీసుకెళ్లడమే ఏపీఈపీడీసీఎల్ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఎంఎన్ఆర్ఈ, ఎన్ఆర్ఏడిసిఏపి అధికారులు మరియు వినియోగదారులందరికీ తమ సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.



## కస్తూర్బా గాంధీ బాలిక విద్యార్థినిలకు పరీక్ష సామాగ్రి పంపిణీ



**ఆనందపురం , పెన్, పవర్ , ఫెబ్రవరి 12**

ఆనందపురం మండలం నేలతెరు గ్రామం లోడగలవాని పాలెం పంచాయతీ పరిధిలో గల కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం( కేజీబీవీ )లో ప్రముఖ సంఘ శ్రీ కొట్యాడ సత్యమూర్తి గారు పదవ తరగతి ఇంటర్ మొదటి సంవత్సరం ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినిలకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారని ఇన్చార్జి ప్రిన్సిపాల్ బి .నాగమణి గారు తెలియజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి జోగేంద్రనాథ్ గారు మాట్లాడుతూ సత్యమూర్తి గారి లాంటి సంఘ సేవకులు మన పాఠశాలకి వారి సేవలను అందించడం ఎంతో సంతోషంగా ఉందని వారి సేవలను కొనియాడారు వారి ఆశీస్సులతో పిల్లలందరూ కూడా మంచి మార్కులతో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని తెలియజేశారు.

సత్యమూర్తి గారు మాట్లాడుతూ

మేము ఎన్ని సేవా కార్యక్రమాలు చేసిన విద్యార్థులకు చేస్తున్న సేవకే ఎనలేని సంతృప్తిగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు భవిష్యత్తులో కూడా కేజీబీవీ పాఠశాలకు సపోర్టుగా ఉంటానని విద్యార్థులు అందరూ కూడా పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ కోరుకొండ శివాజీ కో ఆప్షన్ మెంబర్ మరియు ప్రజా సంకల్ప వేదిక విద్యార్థి విభాగం జాతీయ ఉపాధ్యక్షులు. బొడ్డపు బంగార్రాజు. వైస్ చైర్మన్ మంగ

ఆ ప్పన్న. ఆనందపురం హైస్కూల్ తెలుగు మాస్టారు శంకర్రావు గారు. మ్యాథ్స్ ఉపాధ్యాయులు. శ్రీనివాస రావు గారు కేజీబీవీ పాఠశాల పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## యుటిఎఫ్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డ్ క్యాంపెయిన్

**11వ పిఆర్సీ తక్షణమే రాష్ట్ర కూటమి ప్రభుత్వం అమలు చేయాలి.**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఫిబ్రవరి 12.** 11వ పిఆర్సి లో జరిగిన ఆర్థిక నష్టానికి న్యాయం చేయాలని కోరుతూ ముంచంగిపుట్టు యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోస్ట్ కార్డ్ క్యాంపెయిన్ గురువారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సమారెడ్డి రాజు, సీసా గోపిలు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉపాధ్యఉద్యోగులులకు ఇచ్చిన హామీలైనా పిఆర్సి తదితర ఆర్థిక సమస్యలపై తమ డిమాండ్లను తెలియజేశారు. 1జులై 2023 నుంచి అమలు కావలసిన పీఆర్సి కమిషన్ ను ఇప్పటివరకు నియమించక పోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పిఆర్సి కమిషన్ ఛైర్మన్ నియమించి 29శాతం ఐఆర్ ప్రకటించాలని కోరారు. అలాగే ఉద్యోగులు, పెన్షనర్లకు పెండింగ్ లో ఉన్న బకాయిల చెల్లింపుకు స్పష్టమైన రూట్ మ్యాప్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దుచేసి మెమో నెంబర్ 57 ప్రకారం 2004 కు ముందు నియామక ప్రక్రియ పూర్తి అయిన వారికి పాత పెన్షన్ అమలు చేయాలని ప్రభుత్వనికి కోరారు. అలాగే ఉద్యోగుల హెల్త్ కార్డులు, మెడికల్ బిల్లుల సమస్యలను కూడా తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి మొశ్యా. ధర్మారావు, కార్యవర్గ సభ్యులు ఎ.గాసన్న ఆర్.పుండరీ, త్రినాథ్ రామచందర్ సిద్దేశ్వరరావు, మహేష్ బాబు, మాణిక్యం, వీరన్న, తిరుపతిరావు, ఎల్ అవినాష్ ఎం. రాజు గణేష్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల కష్టాలకు చెక్ పెట్టిన కూటమి ప్రభుత్వం

- విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో
- ఫీజు రీయింబర్స్ మెంట్ 1200 కోట్ల బకాయిలు విడుదల
- మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్ హర్షం వ్యక్తం



**గుమ్మలక్ష్మీపురం ఫిబ్రవరి 12 పెన్ పవర్.** కూటమి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు 1200 కోట్లు విడుదల చేసిన సందర్భంగా రాష్ట్ర ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు గుమ్మలక్ష్మీపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్ హర్షం వ్యక్తం చేస్తు గురువారం నాడు ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాట్లాడుతూ పేద విద్యార్థుల కష్టాలను అర్థం చేసుకొని,వారికి అండగా నిలిచి ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయడంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు విద్య పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని.యువగళం కార్యక్రమంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతునరన్నారు, ఆయనపై యువతకు,విద్యార్థులకు విశ్వాసం మరింత పెరిగిందని.ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదలతో అనేక మంది విద్యార్థులు విద్యను మధ్యలోనే నిలిపివేయాల్సిన పరిస్థితి నుండి బయటపడ్డారని వారి భవిష్యత్తుకు ఈ నిర్ణయం గొప్ప భరోసా కల్పించిందని ఆయనతెలిపారు.కూటమి ప్రభుత్వం చెప్పింది చెప్పినట్లే చేసిచూపిస్తోందనడానికి ఇది స్పష్టమైన నిదర్శనమని కన్వీనర్ అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్రంలోని విద్యార్థులందరి తరపున విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని మండల కన్వీనర్ ఆనందం వ్యక్తం చేశారు.

## అంతర్జాతీయ అథ్లెటిక్స్ దుర్గా బాలచంద్రకు మూడు బంగారు పతకాలు

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఫిబ్రవరి 12 :** సంయుక్త భారతీయ ఖేల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేపాల్ దేశంలోని పోక్రా నగరంలో రంగశాల అంతర్జాతీయ క్రీడా ప్రాంగణంలో ఈ నెల 2న నిర్వహించిన అంతర్జాతీయ అథ్లెటిక్స్ పోటీల్లో విశాఖ నగరంలోని 52వ వార్డు కరాసకు చెందిన ఐనాడ దుర్గా బాలచంద్ర విశిష్ట ప్రతిభ కనబరిచి మూడు బంగారు పతకాలు సాధించారు. ఈ పోటీల్లో వివిధ దేశాల నుంచి సుమారు 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. భారత్ తరపున అథ్లెటిక్స్ విభాగంలో పోటీ పడిన దుర్గా బాలచంద్ర 45 ఏళ్లు పైబడిన వయో విభాగంలో 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్ల పరుగు పందేలలో అద్భుత ప్రదర్శన చేసి మూడు బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు. తన పట్టుదల, క్రమశిక్షణతో సాధించిన ఈ విజయంతో దేశానికి కీర్తి తీసుకువచ్చారు. ఈ విజయంతో వచ్చే మే నెలలో శ్రీలంకలో జరగనున్న అంతర్జాతీయ క్రీడా పోటీలకు ఆయన అర్హత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఫౌండర్ జనరల్ సెక్రటరీ పంకజ్ గవల్, శివ తివారీ తదితరులు దుర్గా బాలచంద్రను అభినందించారు.



గత 25 సంవత్సరాలుగా అథ్లెటిక్స్‌లో తన ప్రయాణానికి ప్రోత్సాహం అందిస్తున్న అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబుకు దుర్గా బాలచంద్ర కృతజ్ఞతలు తెలిపారు. స్కూల్, కాలేజీ దశల నుంచే అథ్లెటిక్స్‌లో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో అనేక విజయాలు సాధించానని, ఇప్పుడు అంతర్జాతీయ వేదికపై కూడా విజయం సాధించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో భారతదేశం తరపున మరిన్ని అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొని మరెన్నో పతకాలు సాధించి దేశ ఖ్యాతిని మరింతగా పెంచాలని తన లక్ష్యమని దుర్గా బాలచంద్ర ఆశాభావం వ్యక్తం చేశారు.

## బెహరా ఇంజనీరింగ్ కళాశాలలో 20 రోజుల ఈఎస్‌డీపీ శిక్షణ ప్రారంభం

**విజయనగరం, పెన్ పవర్, ఫిబ్రవరి 12 :** భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎంఎస్ఎంఇ) ఆధ్వర్యంలో నడుస్తున్న ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఈఎస్‌డీపీ) అమలుకు జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జేఎన్‌టీయూ) గురజాడ విజయనగరం తో బెహరా ఇంజనీరింగ్ కళాశాల ఒప్పందం కుదుర్చుకోవడం శుభపరిణామమని బెహరా విద్యాసంస్థల సెక్రటరీ డా. బెహరా చైతన్య ఆనందం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల్లో పారిశ్రామిక దృక్పథాన్ని పెంపొందించడం, స్వయం ఉపాధి వైపు దారితీసే నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రభుత్వ మద్దతుతో, విశ్వవిద్యాలయ పర్యవేక్షణలో ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించబడడం కళాశాలకు గర్వకారణమని తెలిపారు. బెహరా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ డా. శ్రీధర్ పట్నాయక్ మాట్లాడుతూ, 20 రోజులపాటు జరిగే నైపుణ్య మరియు పారిశ్రామిక అభివృద్ధి శిక్షణా కార్యక్రమం ఈనెల ఫిబ్రవరి 17 నుండి కళాశాల ప్రాంగణంలో ప్రారంభమవుతుందని వెల్లడించారు.

ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు, ప్రాక్టికల్ శిక్షణ అందించబడుతుందని తెలిపారు. జేఎన్‌టీయూ గురజాడ విజయనగరం ద్వారా ఈ శిక్షణా కార్యక్రమం అమలు చేయబడుతుందని, శిక్షణలో పాల్గొనే వారికి పరిశ్రమల దృక్పథంతో కూడిన అభ్యాసం, ప్రాజెక్ట్ ఆధారిత శిక్షణ, వ్యాపార ప్రణాళిక తయారీపై మార్గదర్శనం అందించబడుతుందని చెప్పారు. ఈ శిక్షణ విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగుపరచడమే కాకుండా, స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకునే సామర్థ్యాన్ని కూడా పెంపొందిస్తుందని పేర్కొన్నారు. శిక్షణలో పాల్గొనదలచిన విద్యార్థులు ముందస్తుగా కళాశాలలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ నైపుణ్యాలు, పారిశ్రామిక ఆలోచనా విధానాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారి నారాయణ, అధ్యాపకులు రక్షిత్ కుమార్ పాండే, మహేష్, కుప్పిలి గణేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందడంతో పాటు, పరిశ్రమల అవసరాలకు తగిన మానవ వనరులను తీర్చిదిద్దే దిశగా కళాశాల ముందడుగు వేసిందని విద్యావర్గాలు అభిప్రాయపడ్డాయి.

# భారత నౌకాదళ స్వావలంబనకు అద్దం పడిన మీడియా పర్యటన



స్టెల్త్ ఫ్రిగేట్ 'ఐఎన్ఎస్ ఉదయగిరి' సామర్థ్యాల ను ప్రత్యక్షంగా వీక్షించిన జర్నలిస్టులు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 12 :** భారత నౌకాదళం సముద్ర భద్రతా వ్యవస్థ, కార్యాచరణ సిద్ధత, స్వదేశీ రక్షణ ఉత్పత్తుల పురోగతిని ప్రజలకు చేరవేసే లక్ష్యంతో ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఆధ్వర్యంలో ప్రత్యేక మీడియా అవుట్‌రీచ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉత్తరాఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్‌కు చెందిన జర్నలిస్టుల బృం దం విశాఖపట్నంలోని ఈస్టర్న్ నేవల్ కమాండ్ (సన్‌రైజ్ కమాండ్) ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది.ఈ పర్యటనలో భాగంగా ఈస్టర్న్ ఫ్లీట్ (పూర్వి బేడు) నౌకలను పరిశీలించిన జర్న లిస్టులకు, భారత నౌకాదళం ఆధునిక సామ ర్థ్యాలు, వ్యూహాత్మక పాత్ర, స్వదేశీ నౌకా నిర్మా ణంలో సాధించిన ప్రగతి గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య ఆకర్షణగా అత్యాధునిక స్టెల్త్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ ఉదయగిరి నౌకను జర్నలిస్టులు ప్రత్యక్షంగా సందర్శించారు. భారత నౌకాదళంలోని వార్‌షిప్ డిజైన్ బ్యూరో రూపొందించి, మజగావ్ డాక్స్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ లో ప్రాజెక్ట్--17ఏ కింద నిర్మించిన ఈ నౌక, తదుపరి తరం బహుళ పయోగ స్టెల్త్ ఫ్రిగేట్లకు ప్రతీకగా నిలుస్తోంది. అత్యాధునిక స్టెల్త్ సాంకేతికతతో, తక్కువ రాడార్ ప్రతిబింబంతో రూపొందిన ఈ యుద్ధ నౌక, సంక్లిష్ట సముద్ర పరిస్థితుల్లో శత్రు గుర్తింపును తప్పించుకుంటూ సమర్థవంతంగా పనిచేయగలదు.ఐఎన్ఎస్ ఉదయగిరి నౌకలో ఆధునిక నిఘా, రాడార్ వ్యవస్థలు, సర్ఫేస్-- టు--సర్ఫేస్, సర్ఫేస్--టు--ఎయిర్ క్షిపణులు, యాంటీ--సబ్‌మేరిన్ యుద్ధ పరికరాలు, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సూట్లు అమర్చారు. ఆధునిక నావిగేషన్, నెట్‌వర్క్--సెంట్రిక్ వార్‌ఫేర్ సాంకేతికతలతో, ఇతర నౌకా వనరులతో సమన్వయంగా సంయుక్త ఆపరేషన్లలో పాల్గొనగల సామర్థ్యం ఈ నౌకకు ఉంది.

నౌక కమాండింగ్ ఆఫీసర్ కెప్టెన్ వికాస్ సూద్ జర్నలిస్టులను స్వాగతించి, నౌక యొక్క ఆపరేషనల్ పాత్ర, నౌకాదళం సిద్ధతపై వివరించారు. డిఫెన్స్ పీఆర్ఓ విశాఖపట్నం కమాండర్ సుజిత్ రెడ్డి, ఐఎన్ఎస్ ఉదయగిరి ఆఫీసర్ ఆఫ్ ద డే లెఫ్టినెంట్ కమాండర్ ప్రశాంత్ కుమార్ సాంకేతిక వివరణ ఇచ్చి, నౌకా ఆపరేషన్లు, యుద్ధ నౌకల పనితీరు, సముద్ర భద్రతలో భారత నౌకాదళం పాత్రను వివరించారు.ప్రిన్సిపల్ వార్‌ఫేర్ ఆఫీసర్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కమాండర్ అంబ్రిష్ యాదవ్ మాట్లాడుతూ, ఐఎన్ఎస్ ఉదయగిరి భారతదేశ స్వదేశీ నౌకా నిర్మాణ సామర్థ్యానికి సజీవ నిదర్శనమని, 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యానికి ఇది బలమైన మద్దతని అన్నారు. యుద్ధ సామర్థ్యాలతో పాటు, మానవతా సహాయం--విపత్తు నిర్వహణ శోధన--రక్షణ, సముద్ర భద్రతా కార్యకలాపాల్లోనూ ఈ నౌక కీలక పాత్ర పోషించగలదని తెలిపారు.

జర్నలిస్టులను నౌకలోని కీలక ప్రాంతాలైన బ్రిడ్జ్, ఫోక్సిల్ ఆయుధ డెక్, హెలికాప్టర్ డెక్ ఒ హ్యాంగర్, బోట్ డెక్, టార్పెడో ఫైరింగ్ డెక్‌లకు తీసుకెళ్లి ప్రత్యక్షంగా చూపించారు. భారత మహాసముద్ర ప్రాంతంలో ఎదురవుతున్న భద్రతా సవాళ్లు, దేశ వ్యూహాత్మక బాధ్యతలు, ఆధునిక స్వదేశీ నౌకల ప్రాముఖ్యతపై నౌకాదళ అధికారులు వివరించారు.

ఈ పర్యటన ద్వారా భారత నౌకాదళం నిర్వ హిస్తున్న ఉన్నత ప్రమాణాలు, సాంకేతిక ఆధు నికత, వృత్తిపరమైన నైపుణ్యాన్ని ప్రత్యక్షంగా చూసిన జర్నలిస్టులు ప్రశంసలు కురిపించారు. ఇలాంటి అవగాహన పర్యటనలు జాతీయ భద్రత, రక్షణ సిద్ధత, స్వదేశీ సాంకేతిక పురో గతిపై ఖచ్చితమైన వార్తా కథనాలు అందించేం దుకు దోహదపడతాయని వారు అభిప్రాయ పడ్డారు.

ఈ మీడియా అవుట్‌రీచ్ కార్యక్రమం భారతదేశ రక్షణ స్వావలంబనను చాటిచెప్పడంతో పాటు, భారత నౌకాదళ సముద్ర సామర్థ్యాల విస్తరణ ను, దేశ ప్రయోజనాల రక్షణలో ఈస్టర్న్ నేవల్ కమాండ్ నిబద్ధతను స్పష్టంగా ప్రదర్శించింది.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం







బ్లాక్ స్పాట్ల వద్ద సంయుక్త తనిఖీలు

**అనకాపల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి 12 :** స్థానిక అనకాపల్లి జిల్లాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు పోలీసు, రవాణా శాఖ మరియు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మరియు అనకాపల్లి సబ్‌డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి ఆదేశాల మేరకు ఈ తనిఖీలు కశింకోట పోలీస్ స్టేషన్ పరిధిలో చేపట్టారు.

ప్రధానంగా ప్రమాదాలకు గురవుతున్న బ్లాక్ స్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించిన అధికారుల బృందం కశింకోట, బయ్యవరం, తాళ్ళపాలెం జంక్షన్లు, నర్సింగిబిల్లి, గొబ్బూరు మరియు ఎన్.జి.పాలెం ప్రాంతాలను పరిశీలించింది. గతంలో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదాల వివరాలను విశ్లేషిస్తూ, ప్రమాదాలకు దారితీస్తున్న కారణాలను గుర్తించేందుకు అధికారులు స్థల పరిశీలన చేశారు. రోడ్డు మలుపులు సరిగ్గా కనిపించకపోవడం, సిగ్నల్ వ్యవస్థ లోపాలు, రాత్రివేళలలో తగినంత వెలుతురు లేకపోవడం, హెచ్చరిక బోర్డుల కొరత వంటి అంశాలను పరిశీలించారు. అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం, హెచ్చరిక సూచికలు (సైన్ బోర్డులు) ఏర్పాటు చేయడం, జంక్షన్ల వద్ద రోడ్డు విస్తరణ మరియు ఇతర మెరుగుదల పనులు తక్షణమే చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో కశింకోట ఇన్స్పెక్టర్ స్వామి నాయుడు, జిల్లా రవాణా శాఖ అధికారి జి. మనోహర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గోపికృష్ణ, ఏఎంవీఐ అమృత గ్రీష్మ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకట నారాయణ, రోడ్లు మరియు భవనాల శాఖ డీఈ, ఎన్‌హెచ్ఏఐ మేనేజర్ లక్ష్మణరావు, సీనియర్ ఇంజనీర్ వసంత సాయి, టోల్ ప్లాజా మేనేజర్ కృష్ణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కశింకోట ఇన్స్పెక్టర్ స్వామి నాయుడు మాట్లాడుతూ, రోడ్డు భద్రతలో ప్రజల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. అతివేగం, అజాగ్రత్త డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన వల్ల అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్నామని తెలిపారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగించుకోవాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని ఆయన సూచించారు.

పోలీసు, రవాణా, ఎన్‌హెచ్ఏఐ మరియు ఆర్ అండ్ బి శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ రహదారి భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించాయి. భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు.

# మహాశివరాత్రి సందర్భముగా బందోబస్త్

గంజాయి అక్రమ రవాణాపై కఠిన చర్యలు

సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి

విశాఖపట్నం ఐజీ గోపీనాథ్ జట్టి

**విశాఖపట్నం, పెన్ పవర్, ఫిబ్రవరి 12 :** విశాఖపట్నం రేంజ్ పరిధిలో మహాశివరాత్రి పండుగ సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని విశాఖ రేంజ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గోపీనాథ్ జట్టి ఆదేశించారు. గురువారం విశాఖపట్నంలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ సమీక్షా సమావేశంలో అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, విజయనగరం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల ఎస్పీలు, అదనపు ఎస్పీలు, డీఎస్పీలు పాల్గొన్నారు. మహాశివరాత్రి ఏర్పాట్లు, ఎన్‌డీపీఎస్ చట్ట అమలు, సైబర్ నేరాలు, సోషల్ మీడియా దుర్వినియోగం, లా అండ్ ఆర్డర్ అంశాలపై సమగ్ర సమీక్ష జరిగింది.

మహాశివరాత్రి బందోబస్త్‌పై దృష్టి, మహాశివరాత్రి సందర్భంగా శైవక్షేత్రాలకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఐజీ ఆదేశించారు.

ముఖ్య పుణ్యక్షేత్రాల్లో క్యూ లైన్లు, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, అత్యవసర ఎగ్జిట్ పాయింట్లు, పార్కింగ్ ప్రాంతాలను ముందస్తుగా గుర్తించి, ఇతర శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ల ద్వారా సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ చేయాలని తెలిపారు. వృద్ధులు, మహిళలు, పిల్లలు, దివ్యాంగుల కోసం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. గంజాయి అక్రమ రవాణాపై కఠిన చర్యలు ఒడిశా రాష్ట్రం నుంచి జరుగుతున్న గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో పటిష్టమైన కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని ఆదేశించారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి రేంజ్ పరిధిలో నివసిస్తూ అక్రమ రవాణా నిర్వహిస్తున్న ముఠాలను ఛేదించేందుకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయాలని జిల్లా ఎస్డీపీవోలు, అదనపు ఎస్పీలు, ఎస్పీలకు సూచించారు.

జూన్ 2024 నుంచి ఇప్పటివరకు గంజాయి కేసుల్లో పటిష్ట దర్యాప్తు చేపట్టి 52 కేసుల్లో 98 మందికి కోర్టులు శిక్షలు విధించాయని వెల్లడించారు. కఠిన కారాగార శిక్షలు పడేలా సమగ్ర దర్యాప్తు నిర్వహించిన అధికారులకు గుడ్ సర్వీస్ ఎంట్రీలు (రివార్డులు) అందజేసినట్లు తెలిపారు. అక్రమ రవాణాలో పాల్గొన్న 14 మంది నేరస్తులకు చెందిన రూ. 9,19,17,290 విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ప్రజల సహకారంతో మరిన్ని వివరాలు సేకరించి ఆస్తుల గుర్తింపు చేపట్టాలని సూచించారు. పునరావృత నేరస్తులపై నిఘా కోసం 1602 మంది గంజాయి నేరస్తులపై హిస్టరీ షీట్లు తెరిచినట్లు తెలిపారు. 92 మందిపై పిట్ ఎన్‌డీపీఎస్ చట్టం ప్రయోగానికి ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. 64 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి 447 పరారీలో ఉన్న నేరస్తులు, 332 నాన్-బెయిలబుల్ వారెంట్లు ఉన్న ముద్దాయిలను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు.

సైబర్ నేరాలు, సోషల్ మీడియాపై ప్రత్యేక పర్యవేక్షణ సైబర్ మోసాల కేసుల్లో బాధితుల డబ్బులు బ్యాంకుల్లో ఫ్రీజ్ అయ్యిన వెంటనే కోర్టు అనుమతితో ఆలస్యం లేకుండా తిరిగి అందేలా చర్యలు తీసుకోవాలని ఐజీ ఆదేశించారు. డిజిటల్ అరెస్ట్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్, ట్రాఫిక్ చలానా, ఎస్బీఐ యోనో, వాలెంటైన్స్ డే సర్ప్రైజ్ వంటి ఏపీకే ఫైళ్ల ద్వారా జరుగుతున్న మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ మోసం జరిగిన వెంటనే 1930 హెల్ప్‌లైన్ లేదా సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు.

సోషల్ మీడియాలో అసభ్య, అభ్యంతరకర పోస్టులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే 11 మందిని గుర్తించి కేసులు నమోదు చేయగా, నలుగురిపై హిస్టరీ షీట్లు తెరిచినట్లు వెల్లడించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనల అమలుపై కఠిన చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా డ్రంకెన్ డ్రైవ్‌పై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. దొంగతనాల నివారణకు రాత్రి గస్తీ పెంచాలని, అంతర్రాష్ట్ర ముఠాల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని ఆదేశించారు. ఈవ్ టీజింగ్, పబ్లిక్ డ్రింకింగ్ వంటి నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలను సమర్థంగా వినియోగించాలని సూచించారు. విశాఖపట్నం రేంజ్ పరిధిలో శాంతిభద్రతలు కాపాడేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఐజీ గోపీనాథ్ జట్టి స్పష్టం చేశారు.

## 89వ వార్డులో వాకింగ్ ట్రాక్ పార్క్ నిర్మాణానికి శంకుస్థాపన

జీవీఎంసీ నుంచి రూ.97 లక్షల నిధుల మంజూరు



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఫిబ్రవరి 12 :** గ్రేటర్ విశాఖ నగరంలోని 89వ వార్డు పరిధిలో ఎర్ర చెరువు వద్ద వాకింగ్ ట్రాక్ పార్క్ నిర్మాణానికి జీవీఎంసీ ద్వారా రూ.97 లక్షల నిధులు మంజూరైన నేపథ్యంలో శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మన శాసనసభ్యులు గణబాబు సహకారం ముఖ్య పాత్ర పోషించింది.

వార్డ్ కార్పొరేటర్ దాడి వెంకట రమేష్, జీవీఎంసీ జోనల్ కమిషనర్ హేమావతి మరియు ఇతర ప్రముఖులు పాల్గొని శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో స్థానికులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, ఎర్ర చెరువు పరిసర ప్రాంత అభివృద్ధి కోసం వాకింగ్ ట్రాక్ పార్క్ నిర్మాణం కీలకమని పేర్కొన్నారు. ఈ పార్క్ నిర్మాణంతో స్థానికులకు ఆరోగ్యకరమైన వాతావరణం లభిస్తుందని, ఉదయం మరియు సాయంత్రం వేళల్లో నడకకు అనుకూలమైన సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

అదనంగా, పార్క్‌లో పచ్చదనం పెంపొందించడం, విశ్రాంతి కోసం బెంచీలు, లైటింగ్ సదుపాయాలు, పిల్లల ఆటవస్తువులు ఏర్పాటు చేయాలని అధికారులు వివరించారు.

వార్డ్ కార్పొరేటర్ దాడి వెంకట రమేష్ గారు మాట్లాడుతూ, తమ వార్డు అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించడం తమ లక్ష్యమని తెలిపారు. శాసనసభ్యులు గణబాబు సహకారం వల్లే ఈ నిధులు మంజూరయ్యాయని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి, ముఖ్యంగా కూటమి నాయకులకు మరియు సహకరించిన అందరికీ నిర్వాహకులు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ వాకింగ్ ట్రాక్ పార్క్ నిర్మాణం పూర్తయిన తరువాత 89వ వార్డు ప్రజలకు ఇది ఒక ముఖ్యమైన ఆహ్లాదకర కేంద్రంగా మారనుంది. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు బొడ్డేటి విజయకుమార్, కూటమి నాయకులు శ్యాంసుందర్, దాడి సురేష్, ఎస్ శ్రీనివాసరావు, గవ్వ భాస్కరరావు, స్థానిక పెద్దలు, నాయకులు పలువురు పాల్గొన్నారు.

## భద్రగిరి సీహెచ్‌సీ ను ఆకస్మిక తనిఖీచేసిన జాయింట్ కలెక్టర్.

**గుమ్మలక్ష్మీపురం ఫిబ్రవరి 12 పెన్ పవర్.** మండలంలో గల స్థానిక భద్రగిరి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)ను జాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్యసేవలు,సదుపాయాలపై ఆయన వివరాలు వైద్య సిబ్బందికు అడిగి తెలుసుకున్నారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని వైద్యులకు సూచించారు,అత్యవసర మందులు అందుబాటులో ఉండాలని అలాగే సిబ్బంది తప్పకుండా సమయపాలన పాటించాలని హెచ్చరించారు.వార్డులు,ఔషధ నిల్వలు,రిజిస్టర్ నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి రోగులతో నేరుగా మాట్లాడి చికిత్స,సిబ్బంది వ్యవహారంపై అభిప్రాయాలు సేకరించారు.ఆయనతో పాటు గ్రామ సర్పంచ్ బొత్తాడా గౌరీ శంకర్రావు,వైద్య సిబ్బంది ఉన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com